
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం
26.11.2023

# కార్తీక పూర్ణిమ విశిష్టత



# చైర్మన్‌తో ముఖాముఖి



**నూకారపు సూర్యప్రకాశరావు**
**చైర్మన్, నేటి దిన పత్రిక సూర్య**

**ఇప్పుడు ఇదే మాట వినిపిస్తోంది. దేశ వ్యాప్తంగా ఐదురాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలను తమవైపు తిప్పుకొనేందుకు పార్టీలు తమవంతు ప్రయత్నాలు చేస్తున్నాయి. చేశాయి. అయితే.. ఒక్క ఈశాన్య రాష్ట్రం మిజోరాంలో తప్ప.. అసెంబ్లీ ఎన్నికలు జరిగిన మధ్యప్రదేశ్,ఛత్తీస్‌గఢ్, ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న రాజస్థాన్‌లోనూ నోట్ల కట్టల పంపిణీ విరివిగా సాగింది. ఇందులో ఏమీ ఎలాంటి అభ్యంతరం, భయం కూడా లేదని అభ్యర్థులే చెబుతున్నారు. ఇతేవటి సార్.... ఈ విచ్చలవిడితనం. మీరేమంటారు.**

**– బందులుప్పి విజయలక్ష్మి, హైదరాబాద్**

ఔను. మీరు అన్నది నిజమే విజయగారూ.... ఏదీ ఊరేకే రాదు. ప్రజలు తమ సమయాన్ని మా కోసం వెచ్చించి లైన్‌లో నిలబడి సుదూర ప్రయాణం చేసి వస్తున్నారు. కాబట్టి.. వారికి ఖర్చుల కింద అడ్వాన్స్‌గా కొంత సొమ్ము ఇస్తే.. తప్పేంటి? అని రాజస్థాన్‌కు చెందిన బీజేపీ నాయకుడు ప్రశ్నించడం అందరినీ విస్మయానికి గురి చేసిందని చెప్పక తప్పది. . అయితే.. ఇది వివాదం కాలేదు కరికదా.. కాంగ్రెస్ నేతల నుంచి కూడా సమర్థన వ్యాఖ్యలే వినిపించడం గమనార్హం. పేదలు.. పాపం దూర ప్రాంతాల నుంచి ఎన్నికలలో ఓటు వేసేందుకు వస్తున్నారు. మేం స్వయంగా వాహనాలు ఏర్పాటు చేయడానికి నిబంధనలు అడ్డు వస్తున్నాయి. అందుకే ప్రయాణ, భోజన ఖర్చులు ఇవ్వడం తప్పుకాదు. ఇది ప్రలోభం కాదు అని కాంగ్రెస్ పార్టీ రాజస్థాన్ చీఫ్ బీజేపీకి వంత పాడటం విశేషం. . తెలంగాణ లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. కొన్ని కొన్ని చోట్ల.. ఇరు పార్టీల అభ్యర్తులు కూడా సర్దుకు పోతున్నారు వాస్తవానికి ప్రత్యర్థి వర్గం.. ఓటర్లకు డబ్బులు పంచితే.. మరో వర్గం దానిని బట్టబయలు చేసే సంస్కృతి కొన్నాళ్లు సాగింది. కానీ, ఇప్పుడు సర్దుకు పోయే సంస్కృతి వచ్చింది. ఆయనా పంచుతున్నాడు.నేను కూడా పంచుతున్నా.. ఒకరిపై ఒకరు నిఘాపెడితే.. వచ్చేదేముందని ఉమ్మడిఖమ్మం జిల్లాకు చెందిన ఓ సీనియర్ నాయకుడు ఇటీవల బహిరంగంగానే వ్యాఖ్యానించారు. అంతేకాదు.. డబ్బులు పంచడాన్ని కూడా ఆయన సమర్థించాడు. ఇక, ఈ కీలక సమయంలో పెద్దనోట్ల రద్దు విషయం రాజకీయాల్లో హాట్ టాపిక్ అయింది. పెద్ద నోట్లు ఉండి ఉంటేనా? అంటూ.. నాయకులు శూన్యంలోకి చూస్తూ.. నిట్టూరుస్తున్నారు. ప్రస్తుతం రూ.500లకు మించి పెద్దనోటు లేదు. వీటిని తరలిస్తూ.. పట్టుబడుతున్న ఘటనలు తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మరోసారి నేతల మధ్య పార్టీలకు అతీతంగా పెద్దనోట్ల వ్యవహారం.. చర్చకు రావడం గమనార్హం.

**తెలంగాణ రాష్ట్ర శాసనసభకు ఈనెల 30 ఎన్నికల నిర్వహణకు ఒక పక్క అధికార యంత్రాంగం ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తుండగా మరో పక్క రాజకీయ పార్టీలు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు చివర ప్రయత్నాలు ప్రారంభించాయి%ొా%బీఆర్ యస్ ,కాంగ్రెస్ ,బీజేపీ ఎవరికీ వారే గెలుపు ధీమాతో ఉన్నాయి%ొా%అభ్యర్థులు నిద్రాహారాలుమాని ప్రచారానికి పరుగులు పెడుతున్నారనిపిస్తోంది, మీరేమంటారు.**

**కర్రి రామ్ ప్రసాద్, వరంగల్**

అవును రామ్ గారూ... ఈనెల 28 సాయంత్రంతో ఎన్నికల ప్రచారం ముగియనుండగా ఎన్నికలు జరుగుతున్న మిగతా రాష్ట్రాల్లో ప్రచారం ముగియడం కొన్ని చోట్ల పోలింగ్ ముగియడంతో తెలంగాణ పై రాజకీయ వాతారణం కేంద్రీకృతమైంది %ొా%అన్ని పార్టీల జాతీయ నాయకులూ శుక్రవారం నుంచి రాష్ట్రానికి క్యూకట్టారు %ొా% బీజేపీ తరుపున ప్రధాని మోడీ చివరి మూడు రోజులు ప్రచారంలో పాల్గొననుండగా , కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా , రాజ్ నాథ్ సింగ్ , జెపి నడ్డా, పలువురు కేంద్ర మంత్రులు విసుగు విరామం లేకుండా ప్రచారంలో పాల్గొంటున్నారు %ొా%కాంగ్రెస్ నుంచి ఇప్పటికే ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే ,ఆపార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ , జైరాం రమేష్ , కర్ణాటక సీఎం సిద్దరామయ్య , డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ , అధికార ప్రతినిదులు , వివిధ సంఘాల నాయకులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు %ొా%అధికార బీఆర్ యస్ నుంచి సీఎం కేసీఆర్ అన్ని నియోజకవర్గాల్లో ప్రచారం చిరవదశకు చేరుకోగా , పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ , మంత్రి హరీష్ రావు , ఎమ్మెల్సీ కవిత బీఆర్ యస్ అభ్యర్థుల తరుపున జరుపుతున్న ప్రచారం పతాక స్థాయికి చేరింది%ొా%ఎంఐఎం తరుపున అసదుద్దీన్ ఒవైసి , అక్బరుద్దీన్ ఒవైసి ఆపార్టీ తరుపున ప్రచారం నిర్వహిస్తున్నారు .. సిపిఐ కాంగ్రెస్ లో పొత్తులో భాగంగా పోటీచేస్తున్న కొత్తగూడెం లో ఆపార్టీ ప్రధాన కార్యదర్శి డి .రాజా, జాతీయకార్యదర్శి డాక్టర్ కె నారాయణ ప్రచారంలో పాల్గొన్నారు .. సిపిఎం రాష్ట్రంలో 19 నియోజకవర్గాల్లో ఒంటరిగా పోటీచేస్తుండగా ,జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి , ఆపార్టీ అగ్రనాయకులు మాణిక్ సర్కార్ , బృంద కారత్ , బీవీ రాఘవులు లాంటి వారితో ప్రచారం హోరెత్తిస్తున్నారు %ొా%బీఎస్పీ అధినేత్రి కుమారి మాయావతి ఆపార్టీ అభ్యర్థుల తరుపున ప్రచారం నిర్వహించారు %ొా%కొన్ని నియోజకవర్గాల్లో స్వంతంత్ర అభ్యర్థులు కూడా గట్టి పోటీనిస్తూ ప్రధాన పార్టీల అభ్యర్థులకు చెమటలు పుట్టిస్తున్నారు %ొా% మొత్తం రాష్ట్రంలో ఉన్న 119 నియోజకవర్గాలకు ఒకేసారి నవంబర్ 30 ఎన్నికలు జరగనున్నాయి%ొా%2290 అభ్యర్థులు పోటీలో ఉన్నారు %ొా%3 .17 కోట్ల మందికి పైగా ఓట్లర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంటుంది%ొా%ఇప్పటికే ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం ఓట్లర్లు స్లిప్పలను పంపిణి చేసింది%ొా% జయాపజయాలను ఓటర్లే నిర్ణయిస్తారు. అంతా వారి చేతుల్లోనే ఉంది.

# లెజెండ్

## చేనేత పితామహుడు ప్రగడ కోటయ్య



సనాతన సాంప్రదాయాలకు, ప్రాచీన సంస్కృతికి అనాదిగా ఆలవాలమైన భారత దేశంతో చేనేత విడదీయలేని బంధం అనుబంధం, సంబంధం కలిగి ఉంది. భారతీయత సాంస్కృతిక కళలలో ముఖ్యమైనద్దై, వారసత్వానికి ప్రతీక అయిన చేనేత కళ దేశానికి గర్వకారణం. భారత స్వాతంత్ర్యోద్యమంలో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర్య సమపార్జనకు ఒక సాధనంగా నిలిచింది చేనేత. గాంధీజీ కూడా రాట్నంపై నూలు వడకడానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. అంతటి ప్రాధాన్యత కలిగిన చేనేతనే ఊపిరిగా జీవించి, చేనేత కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడి, వ్యవసాయ రంగం తర్వాత చేనేతకు గుర్తింపు తెచ్చిన చిత్తశుద్ధి గల జాతీయ నేత ప్రగడ కోటయ్య. ఆయన భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ఉత్తమ పార్లమెంటే రియన్. చేనేత ఉద్యమానికి నాయకుడు .

జాతీయ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తునే, చేనేత పరిశ్రమ రక్షణ కోసం పోరాడిన యోధుడు ప్రగడ కోటయ్య. ఎన్.జి.రంగా అడుగు “జాడలలో నడిచి మహాత్మా గాంధీ ఆశీస్సులతో జాతీయ చేనేత కాంగ్రెస్ స్థాపించి ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. చేనేత కార్మికులకు ప్రయోజనం కలిగించేందుకు సహకార సంఘాలు ఒక మార్గంగా సూచించారు. మగ్గంతో బట్టలు నేసే కుటుంబంలో పుట్టి పెరిగిన కోటయ్య దేశవ్యాప్త చేనేత కార్మికుల ప్రయోజనాలే లక్ష్యంగా కొన ఊపిరి వరకు నిరంతరం శ్రమించారు. చేనేతరంగంతో పాటు రైతులు, జిన్నింగ్, స్పిన్నింగ్, కాంపోజిట్ మిల్లులపై ఆమూలాగ్రం అధ్యయనం చేసిన పరిశోధనా విద్యార్థి కోటయ్య .

గుంటూరు జిల్లా నిడుబ్రోలులో ప్రగడ వీర భద్రుడు, కోటమ్మ దంపతులకు 1915 జూలై 26న కోటయ్య జన్మించారు. 1931లో ఎస్ఎస్ఎల్సీ స్కూలు ఫైనల్ ఉత్తీర్ణత సాధించి, కొంత కాలం బాపట్ల తాలూకా బోర్డులో ఉపాధ్యాయుడుగా పని చేశారు. మద్రాస్ టెక్స్టైల్స్ ఇన్స్టిట్యూట్ లో చదివి అక్కడ సూప ర్వైజర్గా పనిచేసారు. 1935లో ఏర్పడిన మద్రాసు రాష్ట్ర చేనేత పారిశ్రామికుల సహకార సంఘంలో ప్రొడక్షన్ ఇన్చార్జిగా ఉద్యోగంలో చేరి సర్కారు జిల్లాల్లో ప్రాథమిక చేనేత సహకార సంఘాలు ఏర్పాటు చేసేందుకు విశేషంగా కృషి చేసారు.

1939లో జరిగిన మద్రాసు రాష్ట్ర కేంద్ర చేనేత సహకార సంఘం ఎన్నికల్లో డైరెక్టర్లుగా చేనేత నాయకులు ఎన్నికయ్యేలా కోటయ్య పథకం రచించి కృతకృత్యులయ్యారు. 1941లో బ్రిటిష్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేనేతరంగం స్థితిగతులను అధ్యయనం చేసేందుకు థామస్ కమిటీని నియమించగా, కమిటీని కోటయ్య గుంటూరు జిల్లాకు ఆహ్వానించారు. వంద పేజీల వె-ంమొరాండాన్ని ఆ కమిటీకి అందజేశారు. 1942లో చెన్న రాష్ట్ర చేనేత పారిశ్రామిక సంఘాన్ని చైతన్య వంతంగా చేసేందుకు దామెర్ల రమాకాంతరావు అధ్యక్షులుగా, కోటయ్య ప్రధాన కార్యదర్శిగా కృషి చేశారు. నూలు కొరతను అధిగమిం చేందుకు నూలు ధరల స్థిరీకరణ కోసం చేనేత రక్షణ యాత్రలు నడిపారు. చేనేత పారిశ్రామికులకు చాలినంత నూలు సరఫరా చేయాలని, నూలు ధరలు అదుపులో పెట్టాలని, నూలు ఎగుమతులు ఆపాలని నినదిస్తూ కోటయ్య ఆందోళనలు చేపట్టారు. అన్ని జిల్లాల్లో ఆకలియాత్రలు, సత్యాగ్రహాలు పెద్దఎత్తున చేపట్టారు. మద్రాసు నగరంలో 1950 ఏప్రిల్ 16 నుంచి జూన్ 30 వరకు 75 రోజుల పాటు కోటయ్య సత్యాగ్రహం నడిపారు. దాదాపు పది వేల మంది చేనేత కార్మికులు ఈ సత్యాగ్రహంలో పాల్గొన్నారు. 75 రోజుల అనంతరం కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి హరేకృష్ణ మెహతాబ్ మద్రాసు వచ్చారు. చేనేత కాంగ్రెస్ నాయకులతో చర్చలు జరిపారు. మంత్రి ఇచ్చిన హామీలతో సత్యాగ్రహాన్ని విరమించారు. 1952 మద్రాసు శాసనసభ ఎన్నికల్లో కిసాన్ మద్దూర్ ప్రజాపార్టీ అభ్యర్థిగా కోటయ్య చీరాల నియోజ చేనేత వర్గాల ప్రయోజనాల కోసం రేపల్లెలో సత్యా గహం చేపట్టారు. ఫలితంగా కోటయ్య జైలు శిక్ష అనుభవించాల్సివచ్చింది.

రెండున్నర దశాబ్దాలు చట్టసభల్లో సభ్యుడిగా ఉన్న కోటయ్య చేనేతే తన శ్వాస ధ్యాస అన్నట్లుగా జీవించారు. చట్టసభల్లో, బయట వేదికలపై చేనేత వస్త్ర రంగం గురించి ప్రపసంగిస్తుంటే ప్రతి ఒక్కరూ ఆసక్తిగా వినేవారు. కోటయ్య డిమాండ్లు, ప్రతి పాదనలకు భారతదేశ వ్యాప్తంగా ఉన్న చేనేత పారిశ్రామిక వర్గానికి చెందినది అయినందున ప్రతి సభ్యుడూ మద్దతు పలుకుతూ వచ్చారు. చేనేత కార్మికవర్గ ప్రయోజనాల కోసం నిరంతరం అప్రమత్తతతో ఉంటూ వచ్చారు. చేనేతకు సంబంధించి ప్రభుత్వం ఏ నిర్ణయం చేయాలన్నా కోటయ్యను సంప్రదించే చేసేది.

1952లో ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ప్రకాశం పంతులు స్థాపించిన కృషీకార్ లోక్ పార్టీ ద్వారా శాసన సభ్యునిగా అఖండ విజయం సాధించి, సాధారణ ఎన్నికలలో చీరాల నుంచి శాసన సభ్యునిగా, 1957 నుంచి 1972 వరకు ఎమ్మెల్యేగా, 1974 నుంచి 1980 వరకు ఎమ్మెల్సీగా ఉన్నారు. అనంతరం 1990 నుంచి 1995లో మరణించేంత వరకు రాజ్యసభ సభ్యునిగా ఉన్నారు. 1974 నుంచి 1978 వరకు పీసీసీ ప్రధాన కార్యదర్శిగా పని చేసారు. 1945లో ఏర్పడిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ వీవర్స్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. నిరంతరం ప్రజాజీవితం గడిపిన కోటయ్య అనారోగ్యం కారణంగా 1995 నవంబర్ 26న మరణించారు.

70వ జన్మదినం సందర్భంగా చీరాలలో జరిగిన సభలో ఆనాటి ఉత్తరప్రదేశ్ గవర్నర్ బెజవాడ గోపాలరెడ్డి, కోటయ్య గారికి ‘ప్రజాబందు’ బిరుదు నిచ్చి సత్కరించారు. కోటయ్య మరణాంతరం రాష్ట్ర ప్రభుత్వం వెంకటగిరిలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ సంస్థకు ప్రగడ కోటయ్య పేరు పెట్టడం జరిగింది.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

## నవ కవిత్వం

# ఎన్నికల నానీలు



ఆ అభ్యర్థి ఓట్లు
నోటాకు సమానం
నోట్లు
పంచలేదు మరి !

ఐదేళ్ళకు ఒక్కసారే
పరిమళిస్తుంది !
కులపుష్పం
ఓ కాగితం పువ్వు

ఒక్క ఓటు
హంగ్‌ని జయించింది
ఓడిన ఓట్ల
విలువెంత?

ఉచితం
అనుచితం
ఉపాధి కల్పన
సముచితం

పోలింగ్ కేంద్రానికి
'హల్క్' వచ్చాడు
పౌరుడు
ఓటరుగా ఎదిగిపోయాడు

రహదారి నాణ్యతే
చూపిస్తుంది,
నీ ఓటుకి
దారి ఏదో !

గంజాయి వనంలో
తులసి మొక్క !
నోటా
కలుపు మొక్కనా ?

'పీల్చే గాలి
ఉచితంగా అందిస్తాం..'
ఓ గడసరి పార్టీ
ఎన్నికల హామీ

మద్యం సీసాపై
పార్టీ గుర్తు !
ఓటరుకి మాత్రమే
కనిపిస్తుంది

– సోమిశెట్టి వేణుగోపాల్
9182584724

## లేఖలు

**ముఖచిత్ర కథనం బాగుంది**


ఈ ఆదివారం అనుబంధంలో మతాలతోనే జాతి సమైక్యత కల సాకారం పేరుతో దివంగత ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుంటూ సాగిన కథనం చాలా బాగుంది. వివిధ సందర్భాలను ప్రత్యక్షంగా కళ్లకు కట్టినట్టు చూపించిన రచయితకు , ప్రచురించిన ఎడిటర్, యాజమాన్యాలకు ధన్యవాదాలు. సందర్భాను సారంగా మన పత్రికలో ప్రత్యేక వ్యాసా లు రాయించి ప్రచురిస్తున్న మీకు, సంపాదక వర్గానికి కృతజ్ఒతలు. తెలుగు భాషపైనా ఓ ప్రత్యేక కాలమ్ నిర్వహిస్తే బాగుం టుంది. భాషను మర చిపోయి బావ దారిద్రంలో ఉన్న వారికి ఉపయోగ పడుతుందని నా మనవి.

**–బి మధుశేఖర్, హైదరాబాద్**

**ఘుమఘుమలు అదురుతున్నాయి**

వారం వారం భాగ్యలక్ష్మి వివిధ రకాలైన వెరైటీ వంటలు రాస్తూ, ఆరో పేజీని ఘుమఘుమలాడి స్తు న్నారు. ఆరోగ్యం, ఆనందం సమ్మి ళితంగా ఆమె చేస్తున్న ప్రయోగా లకు ధన్యవాదా లు. ఆమె నుంచి మరిన్ని కొత్త వంటల రుచులను కోరుకుంటు న్నాం. స్వీట్లు, స్నేక్స్ తయారీలోనూ కొత్త కొత్త రుచులను పరిచయం చేయాలను ఆశిస్తున్నాం.

**– వారాంతపు రజనీ, వరంగల్**




**సినిమా రివ్యూలు బాగున్నాయ్**

వారం వారం విడుదలవుతున్న చిత్రా లలో మంచి చెడ్డలను, నటీ నటులు, సాంకేతిక నిపుఫణుల పనితీరును అర్ధవంతంగా వివరి స్తున్న విశ్లేషకు లకు ధన్యావాదా లు. ప్రధానంగా థియేటర్లలోకి రాకుండా ఓటిటికే పరిమితమవు తున్న సినిమా లపైనా విశ్లేషణలే చేస్తుండటం హర్షించదగ్గది.


**– ముక్కామలపద్మావతి, హైదరాబాద్**
**–శ్రీవల్లి తన్మయ్, హైదరాబాద్,**

**కథలు బాగున్నాయి**

వారం వారం ప్రచురిస్తున్న కథలు బాగున్నాయి కొత్త రచయితలకు మీరందిస్తున్న ప్రోత్సాహం బాగుంది. అలాగే రంకు ధారావాహిక మెచ్చు కోలు గా ఉంది. రచిత కథనా న్ని బాగా నడిపిస్తున్నారు. మంచి రచనలు అందిస్తున్న మీకు ధన్యవా దాలు


**– జి. సర్వేశ్వరరావు, తెనాలి**


# శ్రమ విలువ




కావడి మోస్తే బరువు విలువ
కష్ట పడితే బతుకు విలువ
ఆదమరిస్తే ప్రాణం విలువ
నిరుద్యోగికి ఉద్యోగం విలువ
ఉద్యోగం ఇస్తే డిగ్రీ విలువ
దూరమైతే మనిషి విలువ
చేజారితే క్షణం విలువ
నోరు జారితే మాట విలువ
ఫెయిలైతే ఒక్క మార్కు విలువ
కాలు జారితే మానం విలువ
కాలి నడకలో దూరం విలువ
చెరువు ఎండితే నీటి విలువ
నెలపై పడుకుంటే పరుపు విలువ
చెమట కక్కితేనే శ్రమ విలువ
కరువుకాటకాల్లో వర్షం విలువ
ఎగుసం చేస్తే రైతు విలువ
సాఫల్యతలో జీవితం విలువ
దగ్ధమైతే నిప్పు విలువ
చేయి కాలితే ఉష్ణం విలువ
నీటిలో దూకితే ఈత విలువ
నిరక్షరాస్యుడికి అక్షరం విలువ
నిరు పేదకు మెతుకు విలువ
దీర్ఘ రోగికి ఆరోగ్యం విలువ
కవికి కవన వస్తువు విలువ
దెబ్బ తగిలితే నొప్పి విలువ
చేజారి పగిలితే అద్దం విలువ
విస్పొటనంలో శాంతి విలువ
కలానికి సిరా చుక్క విలువ
పుస్తకానికి విజ్ఞానం విలువ
అవగతం విలువల విలువలు !


**మధుపాళీ**
**9949700037**



# సూర్య బుడత



**బాలల కథ**

## గురువు....!

అవతార పురుషుడైన రాముడంతటి వానికి వసిష్ఠుడనే మహర్షి గురుస్థానం వహించాడు. జగద్గురువైన శ్రీ కృష్ణునికి కూడా సాందీపుడు గురువయ్యాడు. గురు పరంపర ఈ జగత్తులో అనాదిగా ఉంది. ఇక సరైన గురువు దొరకడం పూర్వజన్మ సుకృతం.గురువును ప్రత్యక్ష దైవంగా భావించే సంస్కృతి మనది. అన్నిటికీ దైవమే స్వయంగా రాలేడు. అందుకే ఆయన వివిధ రూపాలలో అంటే తల్లి, తండ్రి, గురువు మొదలైన వారిగా మన శ్రేయస్సును చూస్తూ, ప్రేమను పంచుతూ మన అభ్యుదయానికి తోడ్పడతాడు. అందుకే ఈ ముగ్గురినీ దేవుళ్లుగా అభివర్ణించారు.

గురువును బ్రహ్మ విష్ణు మహేశ్వరులు గాను సాక్షాత్ పరబ్రహ్మంగానూ పేర్కొన్నారు. గురువు అంటే మనలోని అజ్ఞానమనే చీకటిని తొలగించి విజ్ఞాన మనే వెలుగును నింపేవాడని స్థూలంగా పేర్కొంటుంటారు. సాధారణంగా గురువుల్లో రెండు రకాల వారిని మనం చూస్తుంటాం. వారిలో కొందరు ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రసాదించే వారైతే, మరి కొందరు లౌకిక విద్యను నేర్పించేవారు. అయితే ఏ వ్యక్తి అయినా జీవితంలో గురువును ఆశ్రయించవలసిందే. ఒక్కోసారి మనం గురువును గుర్తించ లేకపోవచ్చు. తాళం చెవి లేకుండా తలుపు తెరవడం సాధ్యం కానట్లు గురువు తర్ఫీదు లేకుండా మనకు గుర్తింపు, జ్ఞానం కలగదని వేమన తన పద్యాలలో వివరించారు.ఒక్కోసారి ప్రతిభ కలిగిన విద్యార్థుల వల్ల గురువుకు విశేష ఖ్యాతి లభిస్తుంది. కృష్ణుని వల్ల సాందీపునికి ఎవరికీ లభించనంతటి, ఆయన ఊహించనంతటి ప్రయోజనం సిద్ధించింది.


కృష్ణుడు యమలోకానికి వెళ్లి గురు పుత్రుని సజీవుని చేసి తీసుకువచ్చి గరువుగారి ఋణం తీర్చుకున్నాడు. మంచి గురుశిష్యుల సంబంధాన్ని సారవంతమైన నేలపై సకాలంలో సరి పడా పడ్డ వర్షంగా ఒకరు అభివర్ణించారు. ఇక విద్య నేర్వడం అంటే ప్రతి విషయాన్ని మనం తెలునుకునే ప్రయత్నం చేయడం. వివేకానందుని అభిప్రాయం ప్రకారం జ్ఞానం మనలోనే ఉంది. మన లోనే విజ్ఞానముంటే విద్య నేర్వాలనే ప్రయత్నం దేనికీ అన్న ప్రశ్న ఉదయిస్తుంది. పాలలోనే నెయ్యి, పెరుగు, వెన్న దాగి ఉన్నాయి. అయితే వాటన్నిటినీ బయటకు తెచ్చే ప్రయత్నం చేస్తేనే అవి కనబడతాయి, బయటకు వస్తాయి. ప్రయత్నం చేయకపోతే అవి ఉన్నా కనబడవు. మనలోని వివేకాన్ని వెలికి తెచ్చుకునే ప్రయత్నానికి సహాయ భూతుడిగా, సలహా దారుడిగా ఉంటాడు గురువు.వేమన వంటి భోగి గురువు ఉపదేశం వల్లనే ప్రజా కవి కాగలిగాడు. పూర్వం రాజకుమారులు సైతం గురు కులానికి వెళ్లి గురువుల్ని సేవించేవారు. గురువు ప్రసన్నుడై విద్య నేర్పితే నేర్చుకోవడం, ఆయనను సేవించడం వల్ల విద్య పొందడం, డబ్బు లేదా ఏదైనా ఇచ్చి విద్య నేర్చుకోవడం మినహా విద్య నేర్చుకునేందుకు వేరే ఎటువంటి మార్గాలు లేవు.


గొప్ప గురువు మాత్రమే మన జీవితాల్లో స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తాడు.. అని విశ్వ కవి రవీంద్రనాథ్ టాగూర్ అన్నారు. మనిషి తన జీవిత కాలంలో ఒక వంతు గురువు ద్వారా, మరొక వంతు తన కృషి వల్ల, ఇంకొక వంతు సహధ్యాయిల సహచర్యం వల్ల, మరొక వంతు పాఠశాలల నుంచి నేర్చుకుంటూనే ఉంటాడు. నేర్చుకునే ప్రక్రియ లౌకికంగా ఎప్పుడూ సాగుతూనే ఉంటుంది.

మనిషికి తొలి గురువు తల్లే. ఆమె వెంట ఉండే శిశువు చాలా విషయాలు గ్రహిస్తాడు. శిశువు ప్రపంచాన్ని చూసి చాలా నేర్చుకున్నా, ఎక్కు వగా చూసేది తల్లి కదలికలే కనుక ఆమె నుంచే ఎక్కువ విషయాలు గ్రహిస్తాడు. ఆ తర్వాతే లౌకిక విద్యలు నేర్పే గురువులు, మంత్ర విద్యలు నేర్పే మంత్ర గురువులు బోధనలు చేసే బోధ గురువులు వంటి వారందరూ వస్తారు...


లోకా సమస్తా సుఖినోభవన్తు!

## దారి చూపండి







## చుక్కలు కలపండి



## రంగులేయండి



## వీటిలో తేడాలేంటి?



# దేవుడి భార్య

## సరికొత్త సీరియల్

వర్షం పడేలా ఉంది, మీ అమ్మ ఇంకా రాలేదా? ఎందుకు పోయిందది? చెప్తే వినదు. పశువులను అమ్మేద్దామని నెత్తి, నోరు కొట్టుకొని చెప్పినా వినలేదు. ఈ పాడు వర్షంలో యాడైన కాలు జారి కిందపడితే చూసుకునేవాళ్లు ఎవరు? కిందపడితే తనే చూసుకోవాల్సి వస్తుందని భయం, భార్య కిందపడితే తనను ఎవరు సాకుతారని జంకు.

ఇంటికి పెద్ద అనిపించుకోడానికి అప్పుడప్పుడు అరుస్తాడు. అరవకపోతే పిల్లలు తన మాట వినరని, తనను తండ్రిగా భావించరని, హోదాను కాపాడుకోడానికి, ఇంటికి తానే పెద్దని నిరూపించుకోడానికి పిల్లలను అరుస్తాడు, భార్యను కొడతాడు, రాత్రికి బుజ్జగిస్తాడు. అలా బుజ్జగించడంతోనే ముగ్గురు సంతానం కలిగారు. ఇంకా బుజ్జగిస్తూనే ఉన్నాడు.

"వర్షం వర్షం వర్షం"

"ఉరుములు, మెరుపులు"

'పాత శివాలయం కూలుతుందేమో! అన్నట్లు వర్షం. శివాలయం వెనుక వంక పారుతోంది. వంక నీటిలో శివాలయం కొట్టుకుపోతే! శివుడు నీటిలో మునిగిపోతే!'

మస్తాన్ ఇంటి ముందున్న ఇంట్లోని వరండాలో టెంకాయ చెట్లు గాలికి ఊగుతున్నాయి. దెయ్యం పట్టినవారు జుట్టు విరబోసుకొని ఊగినట్లు. ఇంతకూ దెయ్యాలు ఉన్నాయా? ఉంటే! మనుషులకు ఎందుకు పడతాయి? మనిషి తాననుకున్నది చేయలేనప్పుడు, చేసే అవకాశం లేనప్పుడు ఊహిస్తాడు, ఊహల్లో బతికేస్తాడు. దెయ్యం, దేవుడు కూడా ఊహ, అభూతకల్పన, అవాస్తవిక చిత్రణ, భ్రమ, అయోమయం, ధైర్యం.

'వర్షం.. వర్షం.. వర్షం.. కరువు జిల్లాలో వర్షం. కరువు మాత్రమే పోతుందా? ప్రాణాలు కూడా పోతాయా! వర్షం.'

చీకటి-వర్షం, చీకట్లోని బతుకులను చీల్చే వర్షం, వెలుగుల కోసం వర్షం. వెలుగు, చీకటి.

వర్షం కురుస్తోంది చీకటి తెగుతోంది. సన్న కాలువ, పిల్ల కాలువ, వీధులు, బజారులు, రోడ్లు తడిసిపోయాయి, మునిగిపోయాయి.

మేఘాలు రాలిపడుతున్నట్టు వర్షం. ఎదురింటి వరండాలో టెంకాయచెట్లు ఊగుతున్నాయి, వంగుతున్నాయి. గుడిసె మీద పడతాయేమో, గుడిసె కూలుతుందేమో!.

పైకప్పు చెల్లాచెదురై నీటిలో మెహతాజ్ కొట్టుకుపోతుందేమో, కరెంటు పోయింది. దానికి సాక్ష్యం ఎదురింటిలో లైట్ వెలగడం లేదు. వర్షం కరువుతో పాటు మమ్మల్ని కూడా తీసుకుపోతుందా!.

సూర్యుడు మునిగిపోయాడు మేఘాల్లో, వర్షంలో. ఇప్పుడే వస్తాడో, లేదో! బహుశ ఈరోజు రావడం కష్టం, తెల్లవారితే రావచ్చు.

సూర్యుడు వస్తే ఏంటి? రాకపోతే ఏంటి? 'బీవి ఇంకా రాలేదు' ఏమైందో? ఎక్కడుందో? ఇంకా కొండల్లోనే ఉందో! దావలో ఆగిపోయిందో! బీవి ఇంటికి రాకపోతే మెహతాజ్ ను ఎలా సాకేది? మొన్నే ఇద్దరు ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు కూడా చేసింది. ఇప్పుడు ఇంట్లో మెహతాజ్ మాత్రమే ఉంది. మెహతాజ్ ఆరు ఎండాకాలాలను చూసింది. దాన్ని ఎవరు పెంచుతారు, ఎవరు పెళ్లి చేస్తారు, దాని పెళ్లి కథ పక్కనపెట్టు సారా నీళ్లకు డబ్బు ఎవరు ఇస్తారు? కోడిపంద్యాలు ఆడాలంటే ఎలా? బీవి ఇంటికి చేరుకోవాలి, వర్షం ఆగిపోవాలి.

'కరువుతో నాకేం సంబంధం.. వర్షం వద్దు. కొందరికి వర్షం కావాలి, కొందరికి వద్దు. ఎవరి అవసరాలు వాళ్లవి, ఎవరి కోరికలు వాళ్లవి' కానీ కాలాన్ని శాసించడం ఎలా కుదురుతుంది? ఈ వర్షం ఎందుకు పడుతోంది, ఎవరికోసం పడుతోంది, ఎవరిని అడిగి పడుతోంది. వేళాపాళా లేదా? ఏవేవో ఆలోచనలు మస్తాన్ చుట్టూ చేరి ఇబ్బంది పెట్టాయి, విసిగించాయి, భయపెట్టాయి, గోల చేశాయి.

ఎనుములను అమ్ముదామంటాడు.. అమ్మితే ఇంట్లో గడవదు. వాటివల్లే ఇల్లు నడుస్తోంది, తాగుతున్నాడు, కోడిపంద్యాలు ఆడుతున్నాడు. ఎనుములు లేకపోతే ఆడపిల్లల పెళ్లిళ్లు ఎలా చేసి ఉండేది? ఒక్కక్షణం బీవి రాకపోయినా ఫర్వాలేదు ఎనుములు క్షేమంగా రావాలనుకున్నాడు. భార్య పోతే ఇంకో భార్య వస్తుంది. ఇంకో భార్య వస్తుందన్నది తన ధైర్యం కాదు సమాజం ఇచ్చిన ధైర్యం. ఎనుములు పోతే మళ్ళీ రావు. ఎనుములు రాకపోతే సారా ఉండదు. డబ్బు సంపాదించడం చేతకాదు, చేతకానితనం. చవట, దద్దమ్మ, తాగుబోతు, తిరుగుబోతు. కోడిపంద్యాలు ఆడతాడు కానీ డబ్బు కోసం కాదు, మజా కోసం.



కోళ్లు కొట్టుకుంటూ ఉంటే ఆనందంగా, రంజుగా, కంటికి ఇంపుగా ఉంటుంది. పందెంలో తన కోడి గెలిస్తే విజయం. అది కోడి విజయం కాదు తన విజయం, తన వీరత్వం, తన పరువు, తన అహంకారం, తన మర్యాద, తన హోదా. కోడి గెలిస్తే ఊళ్లో వాళ్లు కోడి గురించి మాట్లాడరు తన గురించి, తన విజయం గురించి.

పుంజు అంటే మస్తాన్ దేనని కొందరు, మస్తాన్ పుంజుకు ఎదురులేదని కొందరు, ఏం పెట్టి పెంచుతాడో? కానీ బరిలోకి దిగితే విజయమే. అలాంటి మాటలు వినాలని ఆత్రుత, దురద, వ్యసనం.

కోడిపంద్యాలలో మస్తాన్ పుంజులు ఎన్నో చనిపోయాయి. చనిపోతే ఏంటి? బీవి దగ్గర డబ్బు గుంజుకొని ఇంకో పుంజును కొంటాడు. పుంజు చనిపోతే ముట్టడు, హలాల్ మాంసమే తింటాడు. వాస్తవానికి హలాల్ కానిది కూడా తింటాడు కాని తన కులపోళ్ళు ఏం అనుకుంటారోనని తినడు.

ఇంకా చెప్పాలంటే పందెంలో పుంజు ఓడిపోయిన తర్వాత అక్కడున్న మాదిగోళ్లకు, మాలోల్లకు పుంజును దానం చేస్తాడు. అదేదో పెద్ద ఘనకార్యం అయినట్టు భావిస్తాడు. తన కులం పెద్దదని సమాజం చెప్పింది. ఇతర కులాలు నీచమైనవని, తక్కువ కులాల వాళ్లు మనుషులే కాదని, బానిసలని పెద్ద కులాలకు చాకిరీ చేయడం కోసమే పుట్టారని తన ఆలోచన, తన భావన, తన అహం, తన కొవ్వు.

పుంజును తినడానికి హలాల్ చేస్తే ఏంటి? చేయకపోతే ఏంటి? ఎలాగైనా దాన్ని చంపేగా తినాలి. మనుషులను వేరు చేయడానికి కులాన్ని, మతాన్ని గుర్తు చేసి వారి సామాజిక హోదాను గుర్తు చేసుకోడానికి కులాల పేరుతో హోదాలను నిర్ణయించిన సమాజాన్ని అగ్రకుల ఆధిపత్యాన్ని పాతిపెట్టాలి. మీరు ముద్దార్ తింటారు, మీరు కాఫర్, మీరు సయితాన్ వారసులు, బిడ్డలు, పీడితులు. మేము దేవుడి బిడ్డలం, సరైన మార్గంలో నడిచేవాళ్లం.

'వర్షం.. వర్షం.. వర్షం' 'ఆగింది'

శబ్దాన్ని తెంచి నిశబ్దం ఆక్రమించింది. తన ఆధిపత్యాన్ని నిరూపించుకుంది. టెంకాయ చెట్లు సడి-సప్పుడు చేయకుండా నిలబడ్డాయి. కొద్దిసేపటి క్రితమే తమ ప్రతాపాన్ని చూపాయి. గాలితో సంగమించి విర్రవీగాయి. కాలం అందరిని ఊపుతుంది. ఊగి ఊగి ఆగిపోవాల్సిందే. బాగా పారిన వంక తన పూర్వ స్థితిని ధరించింది. శివా లయానికి ఏం కాలేదు, శివుడు కొట్టుకుపోలేదు. మస్తాన్ ఇంటి పైకప్పు భద్రంగానే ఉంది. మెహతాజ్ ఏడ్చి పడుకుంది.

వర్షం ఆగింది కాని మస్తాన్ ఆలోచనలు మాత్రం ఎంతకూ ఆగలేదు. ఈ వర్షానికి వంకబడి కట్టకాడ బీవి కొట్టుకుపోయిందేమో! లేదంటే గరండాల వంతెన కింద చనిపోయిందేమో! వెతకాలి, వెతకాలి బీవిని వెతకాలనే అనుకున్నాడు కాని ఎనుములను వెతకడానికి బయలుచేరాడు. వెతుకుతున్నది ఎనుములనే కాని భార్యను వెతుకుతున్నట్టు భ్రమపడ్డాడు. అందరూ అలా అనుకోవాలని తాపత్రయం చెందాడు.

వంకబడి కట్టకాడ ఎనుములు కనపడలేదు, గరండాల వంతెన కింద పశువులు కాని మనుషులు కాని చనిపోలేదు, రుద్రమదేవి గుట్ట ఎక్కి చూశాడు. అంతా నిర్మానుష్యం. రాణితోపు వైపు వెతికాడు ఎలాంటి జాడ లేదు. రంగనాయకుల గుడి వైపు వెళ్ళాడు. ఎనుములు కనపడ్డాయి మరి బీవి?! వెతకాల్సిన అవసరం లేదనుకున్నాడు. బతికుంటే వస్తుంది, చనిపోయి ఉంటే కొట్టుకుపోయి ఉంటుంది. యాడైన తేలితే ఎవరో ఒకరు చెప్తారు. ముందు ఎనుములను ఇంటి దగ్గర కట్టేయాలి.

ఎనుములను అదిలించాడు అవి కదలడం లేదు, మెదలడం లేదు. బాదాడు, తన్నాడు, తోక పట్టుకొని గెలికాడు, వర్షానికి బాగా తడిసిన కట్టెను తీసుకొని కొట్టాడు, చరిచాడు, వేధించాడు. తన భార్యను కొట్టినట్లే, చరిచినట్లే, వేధించినట్లే.

'ఎనుములు అరిచాయి, ఏడ్చాయి, బాధపడ్డాయి.' మస్తాన్ కొడుతున్నందుకు కాదు.

'ఎనుముల కళ్లలో నుండి వర్షం.. వర్షం.. వర్షం.. కొద్దిసేపటి క్రితం పడిన వర్షం కంటే ఉధృతంగా, బలంగా, బాధగా, కనుగుడ్లు ఊడిపోయేలా, చూపు కనుమరుగు అయ్యేలా.'

***

ఎనుములు ఎందుకు కదలడం లేదో మస్తాన్ కి అర్థం కాలేదు. భార్య అయినా, ఎనుములైనా తనమాట వినాల్సిందే. తన దృష్టిలో రెండూ ఒక్కటే. కోపం ఎక్కువైంది. ఎనుములను తన్ని.. భార్యను తన్నినట్లు భావించాడు. ఎనుములను తిట్టి.. భార్యను తిట్టినట్లు భ్రమించాడు.

భార్యను ఎందుకు తన్నాలి? తిట్టాలి? భార్యను తన్నడానికి, తిట్టడానికి కూడా కారణాలు కావాలా? కారణం లేకుండా భార్యను ఏమైనా చేయవచ్చు. చేసే అధికారం తనకు ఉందని నమ్మకం, బరితెగింపు. మెడలోకి తాళిబొట్టు, నుదుటిపై బొట్టు, చేతులకు గాజులు, కాళ్లకు మెట్టెలు, ముక్కుకు ముక్కుపుడక ఇంకా అనేకం ఇచ్చాడు. అవన్నీ తానేమి కొనివ్వలేదు అయినా అవి వేసుకోడానికి అవకాశం ఇచ్చాడు. అదే గొప్ప విషయం, ఘనకార్యం.

మహిళలు పెళ్లి చేసుకోవాలి, భర్త కాళ్ల కాడ పడి ఉండాలి, భర్త ఎలాంటివాడైన భరించాలి. భర్తే సర్వస్వం అనుకోవాలి అప్పుడే పతివ్రత అవుతుంది. లేదంటే లంజ, ముండమోపి, విధవ ఇంకా ఎన్నో!.

'ఎనుములను కొట్టడానికి చిన్న బర్ర అయితే కుదరడం లేదని పెద్ద బర్ర కోసం వెతికాడు. అటూ, ఇటూ చూశాడు. దూరంగా బీవి తెలివి లేకుండా పడుంది. యదపై కొంగు లేదు, మోకాళ్ల వరకు చీర జరిగి ఉంది. కాళ్లకు, చేతులకు రక్తం.'

బీవిని అలా చూడగానే మస్తాన్ కి అయ్యో పాపం అనిపించలేదు. ఎవరితోనే కులికిందని కోపం, వర్షానికి తడిచి అలా కింద పడిపోయిందని ఆలోచించలేకపోయాడు. ఎవరినో పెట్టుకుంది, వాడితో పడుకుంది.

వర్షానికి నాని, గాలికి తూలి నడవలేక, నడిచే శక్తిలేక, బలం కోల్పోయి రోడ్డుపై పడిపోయి ఉంటుందని అనుకోలేదు. అలా అనుకోడు కూడా.. ఎందుకంటే? చాలా మంది భర్తలు భార్యలను అనుమానిస్తారు, అనుమానించడం కాదు భార్యల గురించి భర్తలు ఏం అనుకుంటే అదే నిజం. భార్యల గురించి ఏమైనా అనుకోవచ్చు. భార్యలు మాత్రం భర్తల గురించి ఏమీ అనుకోకూడదు. అనుకుంటే ఇంట్లో స్థానం ఉండదు. భర్తను వదిలితే పుట్టింటికి వెళ్ళే అవకాశం అందరికి ఉండదు. వేరే వాడి దగ్గర ఉంటే పెట్టుకున్నది, ఉంపుడుగత్తె, లంజ, వేశ్య అవుతుంది.

బీవి దగ్గరికి వెళ్లి ముఖంపై చరిచాడు, జుట్టు పట్టుకొని లాగాడు, వక్షోజాలను ఒత్తి చూశాడు, నడుముపై గుర్తులున్నాయేమోనని వెతికాడు. అంతా సరిగానే ఉంది. అయినా అనుమానం, ఏదో జరిగిందనే భ్రమ. పక్కనే గుంతలో ఉన్న వర్షపు నీళ్లను ముఖంపై చల్లాడు. ఆ చంపా, ఈ చంపా వాయించాడు. గస పోసుకుంటూ బీవి లేచింది, బిత్తరచూపులు చూసింది, తాను బతికే ఉన్నానని నిర్ధారించుకుంది. మస్తాన్ వికృతంగా కనపడ్డాడు. లేచిన వెంటనే కొంగు, ఒంటి మీద బట్టలు సర్దుకుంది.

(మిగతా వచ్చేవారం)



రచన : జానీ తక్కెడసిలా
7259511956

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

(గమనిక: వ్యక్తిగత జాతకము అనగా వ్యక్తి పుట్టి నపుడు అతని సమయం, స్థలం, జన్మ వివరాలు ఆధారముగా నిర్మించిన జన్మకుండలి ప్రకారము వ్యక్తికి నడుస్తున్న దశలు, అంతర్దశలు ప్రధానము. గోచారం ఫలితాలు చూసుకునేటప్పుడు ప్రధానముగా వ్యక్తిగత జాతకము లోని దశ అంతర్దశలు కూడా కలిపి చూసుకోవాలి. గోచార రీత్యా రాశి ఫలాలు అశుభము గా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గా ఉంటే రాశి ప్రస్తుత అశుభ ఫలితాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు)

నిర్వహణ :
స్వర్ణకంకణ సన్మానిత,
జ్యోతిష్య చూడామణి,
జ్యోతిర్వాస్తు ప్రజ్ఞా విశారద
డా॥ఈడ్పుగంటి
పద్మజారాణి
91 9849250852,
91 7506976164
padma.suryapaper@gmail.com



# 26.11.2023 నుంచి 2.12.2023 వరకు



## మేష రాశి

అశ్విని 1,2,3,4 పాదములు , భరణి 1,2,3,4 పాదములు కృత్తిక 1వ పాదము

ప్రారంభములో మనసు కొంత అలజడి ఉన్న ప్రశాంతంగా ఉంచే ప్రయత్నాలు చేసుకుంటారు. భావోద్వేగములు నియంత్రణ అవసరము. స్త్రీలతో అభిప్రాయ బేధాలు రాకుండా వ్యవ హరించాలి. కమ్యూనికేషన్ బాగుంటుంది. దూర ప్రదేశాల నుంచి అందె కొన్ని విషయాలు మీకు ఆలోచన కలిగిస్తాయి. ప్రయాణాలు సామాన్యముగా ఉంటాయి. విద్యార్థులు పోటీ పరీక్షల్లో నెగ్గుతారు. ఇమ్యూనిటీ పవర్ పెంచుకోవాలి. శారీరక శ్రద్ధ పెరుగుతుంది. వారము మధ్యలో చిన్ననాటి మిత్రులను కలుస్తారు. సమావేశంలో మీ గుర్తింపు గౌరవం పెరుగుతుంది.భాగస్వామి సహకారం ఉంటుంది. ఆదాయపరంగా కొంత వృద్ధికరంగా ఉంటుంది. ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. దీర్ఘకాలిక అనారోగ్యాలకి కొంత శ్రద్ధ తీసుకుంటారు. రుణాలు చెల్లిస్తారు.



## వృషభరాశి

కృత్తిక 2,3,4 పాదములు ,రోహిణి 1,2,3,4 పాదములు మృగశిర 1,2 పాదములు

వారం ప్రారంభములో చాలాకాలంగా ప్రణాళిక వేసుకున్న వ్యవసాయము, భూమికి సంబంధించి పెట్టుబడి పెట్టడానికి తీవ్రముగా ఆలోచిస్తారు.మీ వృత్తిలో కొంత అభివృద్ధి ఉంటుంది.అధిక శ్రమ ఒత్తిడి ఉన్నప్పటికీ అనుకున్నది సాధించేందుకు ప్రయత్నం చేస్తారు. ఆశించిన గౌరవం పెరుగుతుంది. ఆలోచన వినిపిస్తాయి. విద్యార్థులకు సైంటిఫిక్ గా కొత్త ఆలోచనలు చేస్తారు . స్త్రీ సంతానానికి విద్యా పరంగా అభివృద్ధికరంగా ఉంటుంది వారు ఎంచుకున్న రంగాల్లో నూతన అవకాశాలు. ప్రైవేట్ బిజినెస్ చేసే వారికి ,సివిల్ ఇంజనీర్లకి కొంతవరకు అభివృద్ధి. సృజనాత్మకత పెరుగుతుంది కళా రంగంలో ఉండే వారికి రాణింపు శ్రమకి తగిన విలువ వస్తుంది. కుటుంబ సభ్యులలో ఒకరికి వృత్తిపరంగా నూతన అవకాశములు



## మిధున రాశి

మృగశిర 3,4 పాదములు, ఆరుద్ర 1,2,3,4 పాదములు పునర్వసు 1,2,3 పాదములు

వారం ప్రారంభములో దూర ప్రదేశాలలో విద్య కొరకే విద్యార్థులు చేసే ప్రయత్నాలు ఆశజనకంగా మొదలైన వాటితో ప్రారంభమవుతుంది. మనసులో కోరికలు సాధించేందుకు ప్రయత్నాలు.భూమి నూతన గృహము మొదలైన వాటి గురించి ఎదురుచూస్తున్న విషయాలు సంతృప్తిని ఇస్తాయి. ఆదాయము సంతృప్తినిస్తుంది. రావలసిన ఋణములు అందుకుంటారు ఆధ్యాత్మిక ప్రయత్నాలతో పుణ్యబలాన్ని పెంచుకునే దిశగా ఆలోచనలు చేస్తారు. అనుకూలంగా ఉంటాయి. మీ ఆత్మవిశ్వాసం పెరుగుతుంది సామాజిక సేవ చేస్తారు. వ్యక్తులు తమ రంగలలో పోటీలలో నెగ్గేందుకు తీవ్రంగా కృషి చేస్తారు. వారం మధ్యలో విదేశీ వృత్తికి అవకాశాలు. చర్చలు.



## కర్కాటక రాశి

పునర్వసు 4వ పాదము పుష్యమి 1,2,3,4 పాదములు ఆశ్లేష 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలో వృత్తి పరంగా అభివృద్ధి పరంగా ఉంటుంది. అధికారుల మెప్పు పొందడానికి అవకాశాలు ఉన్నాయి. స్థాన చలనానికి కొంత అవకాశాలు. సామాజిక సేవతో గుర్తింపుగౌరవాన్నిపొందుతారు. ఆకస్మిక ప్రయాణాలు ఉన్నప్పటికీ అనుకోని ఖర్చులు, ఆధ్యాత్మిక ప్రదేశాల సందర్శన మానసిక.తృప్తి,ఆనందాన్నిస్తుంది. సంతానానికి విద్యాపరంగా ఖర్చులు అధికంగా ఉంటాయి. ముఖ్యమైన ఆత్మీయులకు సహకరించడానికి సమయానికి కొంత ధనాన్ని వెచ్చిస్తారు. మనసు ప్రశాంతంగా ఉంటుంది. ముఖ్యమైన చిన్నపాటి ప్రయాణాలు కూడా అవకాశం ఉంది. పెట్టుబడులు పెట్టుట కొరకై ఆలోచనలు చేస్తారు. కమ్యూనికేషన్ బాగుంటుంది. పరాక్రమం పెరుగుతుంది.విదేశీ విద్య కొరకు ప్రయత్నం చేసే విద్యార్థులకు కొంతవరకు అనుకూలంగా ఉంటుంది.



## సింహ రాశి

మఖ 1,2,3,4 పాదములు, పుబ్బ 1,2,3,4 పాదములు ఉత్తర 1వ పాదము

కుటుంబంలో జరగవలసిన కార్యాల కోసం తండ్రితోదీర్ఘ చర్చలు ముఖ్యమైన పనులు నిర్వర్తిస్తారు. మీ మాటలు విషయంలో జాగ్రత్త అవసరం.ముఖ్య వ్యక్తులతో అపార్థాలకు అవకాశాలు లేకుండా ఆత్మీయులను సంప్రదించి మాట్లాడటం మేలు. ఆర్థికంగా అనుకూలంగా ఉన్నప్పటికీ ప్రణాళిక బద్ధంగా లేని ఆకస్మిక ఖర్చులు చికాకులు, ఆందోళనని కలిగిస్తాయి. ఆరోగ్య విషయంలో, ముఖ్య ప్రయాణాలు, నిర్ణయాలు కొంత వాయిదా మంచిది. ఇతరులతో కలహం రాకుండా జాగ్రత్త వహించాలి. తండ్రికి సాంఘికంగా గుర్తింపు పలుకుబడి పెరుగుతుంది. మీ సలహాలు కొరకు ఇతరులు మిమ్మల్ని సంప్రదిస్తారు. వృత్తిపరంగా భాగస్వామితో కలిసి నిర్ణయాలు తీసుకుంటారు. వారము చివరిలో తోబుట్టువులలో స్త్రీలతో కలిసి కొత్త నిర్ణయాలు తీసుకుంటారు.



## కన్యా రాశి

ఉత్తర 2,3,4 పాదములు, హస్త 1,2,3,4 పాదములు చిత్త 1,2 పాదములు

వారం ప్రారంభంలో ముఖ్యపనుల్లో కొంత ఆటంకాలు విసుగునిస్తాయి. ముఖ్యంగా డ్రైవింగ్ విషయాల్లోనూ, ఆహార, ఆరోగ్య విషయంలోనూ శ్రద్ధ తీసుకోవాలి. భూమికి సంబంధించిన అంశాలలో కొన్ని చికాకులు, ముఖ్య పనులలో ఆలస్యంఅయినా ఓర్పుగా ఎదుర్కొని ముందుకు వెడతారు. శ్రమతో పనులు సాధిస్తారు. సంఘంలో గుర్తింపు పెరుగుతుంది మీ శ్రమకు తగిన రివార్డులు. కృషి శీలత పెంచుకుంటారు ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. కుటుంబంలో వ్యక్తుల మధ్య అనుకూలత వాతావరణం బాగుంటుంది. భాగస్వామికి వృత్తిపరంగా గౌరవము గుర్తింపు. దూర ప్రదేశాల నుండీ ఆహ్వానాన్ని అందుకుంటారు. సంతాన అభివృద్ధి సంబంధించిన ప్రణాళికలు. ఆలోచనలు బాగుంటాయి మంచి నిర్ణయాలు తీసుకుంటారు పెద్దలు సహకరిస్తారు.



## తులారాశి

చిత్త 3,4 పాదములు స్వాతి 1,2,3,4 పాదములు , విశాఖ 1,2,3 పాదములు

వారం ప్రారంభం ఆత్మీయులతో కలిసి విహార యాత్రలు రిసార్ట్స్ వంటివటికి వెళ్లే ప్రయత్నాలు చేస్తారు. భాగస్వామి వృత్తి సంబంధ, మరియు మీ వృత్తి అభివృద్ధి అంశాలు, చాలా కాలముగా అనుకున్న వాహన, గృహ సంబంధ పరమైన చర్చలు ముందుకు వెడతాయి. వారము మధ్యలో జీర్ణ సంబంధ చికాకులు. ఆరోగ్యముపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. వృత్తిపరమైన భాగస్వాములతో అభిప్రాయబే ధాలు రాకుండా చూసుకోవాలి. పనులు, ప్రయాణాలు కొంత వాయిదా పడతాయి. నూతన వ్యక్తుల కొరకు ఆకస్మిక ఖర్చులు. గృహ అవసరమైన కొనుగోలు మొదలైన వాటి కోసం ఆలోచనలు చేస్తారు. వారాంతం దీర్ఘకాలిక పెట్టుబడు లకై కుటుంబములో స్త్రీలతో తో కలిసి ఆలోచిస్తారు. గ్రామములో వ్యవసాయ సంబంధ అంశాలు ఆలోచన



## వృశ్చిక రాశి

విశాఖ 4 పాదము అనురాధ 1,2,3,4 పాదములు, జ్యేష్ఠ 1,2,3,4 పాదములు

వారము ప్రారంభమురహస్య శత్రువులపై విజయం సాధిస్తారు. వ్యక్తిగత నైపుణ్యాలను పెంచుకుంటూ ముందుకు వెళతారు. భాగస్వామికి వృత్తిపరంగా అభివృద్ధి కరంగా ఉంటుంది.విద్యా పరమైన పోటీలలో నెగ్గడానికి తీవ్రంగా కృషి చేస్తారు. నిరుద్యోగులకు వృత్తిలో కొత్త అవకాశాలు. ముఖ్యమైన పనులలో ఆలస్యాలు ఆటంకాలు ఉన్నప్పటికీ గట్టిగా కృషి చేసి ముందుకు వెళతారు. కుటుంబ కార్యాలలో పాల్గొంటారు.అధికారము ఉండే ముఖ్య స్త్రీలు సహకరిస్తారు. దూరప్రదేశాల్లో నూతన ఉపాధి అవకాశము. ఆత్మీయులు సహకరిస్తారు వృత్తిపరంగా అభివృద్ధి కరంగా ఉంటుంది .మనసు ప్రశాంతంగా, ధైర్యముగా నిర్ణయాలు తీసుకుంటారు. విదేశీ సంబంధ అవకాశాలు వచ్చినప్పటికీ పూర్తిగా నిర్ణయం తీసుకోరు. బంధువర్గాన్నికలుస్తారు.సంతానార్థులకు అనుకూలమైన సమయం.



## ధనస్సు రాశి

మూల 1,2,3,4 పాదములు పూర్వాషాడ 1,2,3,4 పాదములు ఉత్తరషాడ 1వ పాదము

వారం ప్రారంభంలో సంతానముతో అభిప్రాయ బేధములు రాకుండా వారితో కలిసి నిదానముగా ఆలోచనలు చేయాలి. వృత్తిపరంగా శ్రమ అధిక బాధ్యతలు. ఉపాసన బలము పెంచుకుంటూ ఆధ్యాత్మిక దిశగా ఆలోచిస్తారు తోబుట్టువులతో మంతనాలు సాగిస్తారు వారం మధ్యలో కొత్త వ్యక్తుల పరిచయాలు ఏర్పడతాయి, కొత్త వ్యక్తులని నమ్మి మోసపోవద్దు సమయస్ఫూర్తిగా ఆలోచనలు చేసి ముందుకు వెళ్లే ప్రయత్నాలు ముఖ్య లావాదేవీల్ల .ఆత్మీయులు, సేవకులు సహకరిస్తారు. పలుకుబడిలో ఉన్న వ్యక్తులతో చర్చలు జరిపేటప్పుడు తొందరపాటు పనికిరాదు. కుటుంబ సభ్యుల ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ. సంతానానికి విదేశీ అవకాశాలు. ప్రయాణాలలో పరిచయము లేని వ్యక్తులతో ఇబ్బంది కాకుండా జాగ్రత్త తీసుకోవాలి.



## మకర రాశి

ఉత్తరషాడ 2,3,4 పాదములు, శ్రవణం 1,2,3,4 పాదములు ధనిష్ఠ 1,2 పాదములు

వారం ప్రారంభంలో మీలోని సృజనాత్మకతతో కొత్త రచనలు చేస్తారు. నూతన అంశాలపై శ్రద్ధ. విద్యార్థులకి విద్యపై ఆసక్తి పెంచుకోవాలి అనుకూలంగా ఉంటుంది. కొత్త వ్యక్తులతో వ్యవహరించేటప్పుడు లేదా పెట్టుబడులు పెట్టేటప్పుడు జాగ్రత్త అవసరం. తోబుట్టువులతో సమావేశాలు చర్చలు. చిన్న ప్రయాణాలు చేస్తారు. ఆధ్యాత్మిక చింతన పెంచుకుంటారు. భూమికి సంబంధించి, తల్లి వైపు బంధువులకు సంబంధించి కలహాలు రాకుండా జాగ్రత్త వహించాలి. వాహనాలు నడిపేటప్పుడు తగిన జాగర్త.సమయానికి ఆహార స్వీకరణ అవసరము. వృత్తిలో విదేశీ ఆదాయాన్ని పొందేందుకు అవకాశముంది. ఆరోగ్య విషయంలో యోగా ప్రాణాయామ మొదలైనవి మంచి ఫలితాలు ఇస్తాయి. శ్వాససంబంధ అనారోగ్యాలు చికాకును కలిగిస్తాయి



## కుంభ రాశి

ధనిష్ఠ 3,4 పాదములు శతభిషం 1,2,3,4 పాదములు, పూర్వాభాద్ర 1,2,3 పాదములు

ప్రారంభములో సంతానం కొరకే ఎలక్ట్రానిక్ పరికరాలు విద్యాసంబంధ కంప్యూటర్లు మొదలైన వాటికోసం ధనాన్ని వెచ్చిస్తారు. గృహములో వాతావరణం కొంత చికాకు ఉండటం,సంతానం విషయంలో మీరు ఆశించిన స్థాయిలో వారి ఫలితాలు కొంత తక్కువగా ఉండటం వల్ల త్వరగా మీరు ఆందోళన, మానసిక అశాంతికి లోనవుతారు. అయినప్పటికి మరల మిమల్ని మీరు నెమ్మదించుకొని వారి విషయములో భవిష్యత్తు ప్రణాళికలు చేస్తారుముఖ్యమైన పనులు, ఆరోగ్య విషయంలో అలోచించి నిర్ణయాలు అవసరం. వృత్తిపరంగా పడిన కష్టానికి తగినంత గుర్తింపు రావటం లేదని బాధపడతారు.ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవాలి. తెలియని ఆందోళన అసంతృప్తి ముఖ్యమైన పనులు ముందుకు వెళ్ళకుండా నిరోధించే అవకాశాలు.



## మీనరాశి

పూర్వాభాద్ర 4 వ పాదము ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు రేవతి 1,2,3,4 పాదములు

ప్రారంభంలో రావలసిన ధనం కొంతవరకు అందుతుంది. వాహన గృహసంబంధిత విషయాలలో ఖర్చులు అధికంగా ఉన్నప్పటికీ ఇష్టమైన వస్తువు కొనుట కొరకు వెనుకాడరు. శుభకార్యాల కొరకు నిర్ణయాలు తీసుకుంటారు. మిత్రులు సహకరిస్తారు ధైర్యం పెరుగుతుంది నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి సంఘంలో పలుకుబడి పెరుగుతుంది. తోబుట్టువులు లేదా మిత్రులకు సంబంధించిన వారికి ప్రణాళికల్లో సలహాలిస్తూ సహకరిస్తారు. కుటుంబ సభ్యులతో కలిసి ముఖ్య విషయాలు చర్చిస్తారు. వారం మధ్యలో ధైర్యంగా సంతృప్తికరంగా వృత్తిపరంగా అభివృద్ధి కొరకు వేసుకున్న ప్రణాళికల్లో ఇతర వ్యక్తుల సలహాలు, జోక్యం చికాకు, విసుగు కలిగిస్తుంది. వారంతములో దేవాలయములు సందర్శించడానికి ప్రణాళికలు వేసుకుంటారు.

# కార్తీక పూర్ణిమ విశిష్టత..!



**కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమిని హిందువులకు పరమ పవిత్రమైన రోజు. ఇది మహా శివరాత్రితో సమానమైన పుణ్యదినం. ఈ పర్వదినాన్ని "త్రిపురి పూర్ణిమ", "దేవ దీపావళి" అని కూడా అంటారు. ఆశ్వయుజ అమావాస్య అంటే దీపావళి వెళ్ళిన మర్నాడు కార్తీకమాసం ప్రారంభమౌతుంది. ఇక ఆరోజు నుండి కార్తీకమాసం ముగిసేవరకూ ప్రతిరోజూ సాయంవేళ దీపాలు వెలిగించి సంరంభం చేస్తారు. ముఖ్యంగా కార్తీక సోమవారాలు, కార్తీక పౌర్ణమి పర్వదినాల్లో విశేష పూజలు నిర్వహిస్తారు. ఈ నెల అంతా కార్తీక మహా పూరాణాన్ని పారాయణం చేస్తారు. దేవాలయాల్లో కార్తీక పురాణ శ్రవణం ఏర్పాటు చేస్తారు. సోమవారాలు, రెండు ఏకాదశులు, శుద్ధ ద్వాదశి, పౌర్ణమి దినాలు ఒకదానికంటే మరొకటి అధిక ప్రభావవంతమైనవి. నెలరోజులూ చేసే కృత్యాల ఫలితం ఒక ఎత్తు, పౌర్ణమి నాటి కృత్యాల ఫలితం ఒక్కటీ మరొక ఎత్తుబీ అందువల్ల అనేక వ్రతాలు, పూజలు, కృత్యాలకు, ద్కెవారాధనకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలనీ పురాణాలు వివరిస్తున్నాయి.**

హిందూ మత విశ్వాసాల ప్రకారం, కార్తీక పూర్ణిమ ఎంతో విశిష్టత ఉంది. ఈ పవిత్రమైన రోజున శ్రీ మహా విష్ణువు మత్స్యావతారంలో నీటిలో నివసిస్తాడని చాలా మంది నమ్ముతారు. అందుకే ఈ పర్వదినాన గంగా నదిలో లేదా ఇతర ప్రవహించే నదిలో స్నానం చేస్తారు. 'శివునికి , విష్ణువునకు ఇద్దరికీ ఎంతో ఇష్టమైన మాసం కావున , కావున మానవాళికి వారిద్దరిని కోలిచి తరింస్తే వారి శుభ అనుగ్రహం పొందడానికి తగిన మాసమని దీనికి ఎంతో 'ప్రాశస్త్యం' కలిగినది అని పురాణాలుతెలుపుతున్నాయి. ఈ మాసంలో ప్రతి దినమూ పవిత్రమైనదే.

కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమిని హిందువులకు పరమ పవిత్రమైన రోజు. ఇది మహా శివరాత్రితో సమానమైన పుణ్యదినం. ఈ పర్వదినాన్ని "త్రిపురి పూర్ణిమ", "దేవ దీపావళి" అని కూడా అంటారు. ఆశ్వయుజ అమావాస్య అంటే దీపావళి వెళ్ళిన మర్నాడు కార్తీకమాసం ప్రారంభమౌతుంది. ఇక ఆరోజు నుండి కార్తీకమాసం ముగిసేవరకూ ప్రతిరోజూ సాయంవేళ దీపాలు వెలిగించి సంరంభం చేస్తారు. ముఖ్యంగా కార్తీక సోమవారాలు, కార్తీక పౌర్ణమి పర్వదినాల్లో విశేష పూజలు నిర్వహిస్తారు. ఈ నెల అంతా కార్తీక మహా పూరాణాన్ని పారాయణం చేస్తారు. దేవాలయాల్లో కార్తీక పురాణ శ్రవణం ఏర్పాటు చేస్తారు. సోమవారాలు, రెండు ఏకాదశులు, శుద్ధ ద్వాదశి, పౌర్ణమి దినాలు ఒకదానికంటే మరొకటి అధిక ప్రభావవంతమైనవి. నెలరోజులూ చేసే కృత్యాల ఫలితం ఒక ఎత్తు, పౌర్ణమి నాటి కృత్యాల ఫలితం ఒక్కటీ మరొక ఎత్తుబీ అందువల్ల అనేక వ్రతాలు, పూజలు, కృత్యాలకు, ద్కెవారాధనకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలనీ పురాణాలు వివరిస్తున్నాయి.

మహాభారత కథనాన్ని అనుసరించి కార్తికేయుడు తారకాసురుని సంహరించిన రోజే కార్తీక పౌర్ణమి. ప్రజలను నానారకాలుగా హింసిస్తున్న తారకాసురుడు ఇక లేడన్న ఆనందంతో దీపాలు వెలిగించి సంబరం చేసుకున్నారు. వెయ్యేళ్ళ రాక్షసుల పాలన అంతరించిన శుభసందర్భంగా మహాశివుడు తాండవం చేశాడని పురాణాలు చెప్తున్నాయి.

కార్తీక పౌర్ణమి అటు శివునికి, ఇటు విష్ణుమూర్తికి కూడా ప్రియమైన రోజు. ఈరోజున దీపం వెలిగిస్తే మనం తెలిసీ తెలీక చేసే పాపాలన్నీ హరించుకుపోతాయి. కార్తీక సోమవారాల్లో, కార్తీక పౌర్ణమి రోజున రుద్రాభిషేకం చేయిస్తారు. ఈ విశిష్ట దినాన సత్యన్నారాయణ వ్రతం చేసుకోవడం చాలా శ్రేష్ఠం. ప్రధానంగా కార్తీక పౌర్ణమి నాడు తెల్లవారు జామున సముద్రంలో లేదా నదిలో స్నానం చేయడం శుభప్రదం. నదిలో స్నానం చేసే అవకాశం లేనివారు ఉదయానే లేచి స్నాన జపాలు ముగించి ఆలయానికి వెళ్ళి దేవుని దర్శించుకుంటారు. ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు.

రోజంతా ఉపవాసం ఉండి, సాయంత్రం 365 వత్తులతో కూడిన దీపాన్ని వెలిగిస్తారు. రోజుకు ఒక ఒత్తి చొప్పున ఏడాది మొత్తాన్ని సూచిస్తాయి ఈ ఒత్తులు. కొందరు దీపాలను అరటిదొన్నెపై ఉంచి నదిలో లేదా కొలనులో వదులుతారు. ఇంకొందరు శివాలయంలో దీపాలు వెలిగిస్తారు. ఆ వీలు లేనివారు ఇంట్లోనే దేవునిముందు లేదా తులసికోట ఎదుట దీపం వెలిగిస్తారు.

కార్తీక పౌర్ణమి నాడు శివాలయంలో దీపారాధన చేయడం అంటే ముక్కోటి దేవతలనూ పూజించడమే. సకల పుణ్యనదుల్లో స్నానం చేసిన ఫలం దక్కుతుంది. కార్తీక పౌర్ణమినాడు చేసే దీపారాధనతో ఇహలోకంలో సుఖసౌఖ్యాలు, పరలోకంలో ముక్తి లభిస్తాయి.

(మిగతా 8వ పేజీలో)



(7వ పేజీతరువాయి)

కార్తీక పౌర్ణమి జైనులకు, పంజాబీలకు కూడా విశిష్ట పర్వదినం. గురునానక్ జయంతి కూడా ఈరోజే. ఈ విశేష పర్వదినాన గంగా మహోత్సవం కూడా నిర్వహిస్తారు.
ఈ సమయంలో లక్ష్మీదేవిని పూజించడం వల్ల సిరి సంపదలు పెరుగుతాయని చాలా మంది నమ్ముతారు. కార్తీక పౌర్ణమి రోజున దీపారాధన చేయడం వల్ల ఎన్నో శుభ ఫలితాలొస్తాయని, యాగం చేసిన ఫలితం లభిస్తుందని చాలా మంది విశ్వాసం. ఈ నేపథ్యంలో ఈ ఏడాది కార్తీక పౌర్ణమి శుభ ముహూర్తం.. ఈ పూర్ణిమ ప్రాముఖ్యతలేంటి అనే పూర్తి వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం...

### కార్తీక పూర్ణిమ తిథి ఎప్పుడంటే..

వేద పంచాంగం ప్రకారం, కార్తీక పూర్ణిమ ఈ ఏడాది నవంబర్ 26వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3:52 గంటలకు ప్రారంభమై మరుసటి రోజు అంటే సోమవారం 27వ తేదీన మధ్యాహ్నం 2:45 గంటలకు ముగుస్తుంది. ఈ సమయంలో ఉదయ తిథిని పరిగణనలోకి తీసుకుని, కార్తీక పౌర్ణమిని నవంబర్ 27వ తేదీ సోమవారం జరుపుకుంటారు. ఈ పవిత్రమైన రోజున సత్యనారాయణుడుని పూజించడం, పౌర్ణమి వ్రతం చేయడం, ప్రవహించే నదిలో స్నానం చేయడం, దానధర్మాలు చేయడం వల్ల ఉత్తమ ఫలితాలొస్తాయి.

### కార్తీక పూర్ణిమ పూజా విధానం..

- కార్తీక పూర్ణిమ రోజున సూర్యోదయం కంటే ముందే నిద్రలేచి, పవిత్ర నదులలో లేదా ప్రవహించే నీటిలో స్నానం చేయాలి.
- ఒకవేళ మీకు పవిత్ర నదిలో స్నానం చేయడానికి వీలు కాకపోతే, స్నానం చేసే నీటిలో కొంచెం గంగా జలాన్ని వేసుకుని స్నానం చేయొచ్చు.
- అనంతరం పూజా మందిరంలో లేదా దేవాలయంలో నెయ్యితో దీపం వెలిగించాలి.
- ఈ పవిత్రమైన రోజున పరమేశ్వరుడిని, లక్ష్మీదేవిని విష్ణువుతో పాటు పూజించాలి.
- విష్ణువుకు నైవేద్యాలు సమర్పించి, తులసిని కూడా చేర్చాలి.
- విష్ణువు, లక్ష్మీదేవికి హారతి ఇవ్వాలి. కార్తీక పూర్ణిమ రోజున చంద్రోదయం తర్వాత చంద్రుడికి ప్రత్యేక పూజలు చేయాలి.
- కార్తీక పౌర్ణమి రోజున కార్తీక దీపం వెలిగించడం వల్ల విశేష ఫలితాలొస్తాయి.
- శివాలయాల్లో జ్వాలతోరణం చేస్తారు.
- ఈ పవిత్రమైన రోజున దీప దానం, పండ్లు, నల్ల ఉప్పు, బియ్యం తదితర వాటిని పేదలకు దానం చేయాలి.
- ఆకలితో ఉన్న వారికి ఆహారం అందివ్వాలి.

### కార్తీక పూర్ణిమ ప్రాముఖ్యత..

కార్తీక మాసంలో పవిత్ర నదీ స్నానం, దీపారాధాన, దీప దానాలకు ఎంతో ప్రసిద్ధి చెందింది. ఈ మాసంలో చెరువులు, బావులు, కాలువల్లో భానుడి కిరణాల ప్రభావంతో నీటిలో ఎక్కువ బలం పెరుగుతుందని పురాణాల్లో ప్రస్తావించబడింది. అంతేకాదు దేవుని పూజకు అవసరమైన పువ్వులను అందిస్తుంది. అందుకే కార్తీక మాసంలో పవిత్ర జలాన్ని 'హంసోదకం' అని అంటారు.

### కార్తీక పౌర్ణమి విశిష్టత..

కార్తీక పౌర్ణమి వేళ జాబిల్లి నిండుగా కనిపించడం వల్ల మనసుకు ఎంతో హాయిగా అనిపిస్తుంది. పురాణాల ప్రకారం చంద్రుడు తమో గుణాన్ని హరిస్తాడు. అందుకే తనను పరమేశ్వరుడు తన తలపై ధరించాడు. పౌర్ణమి రోజున వచ్చే వెన్నెల ఎంతో ఆరోగ్యకరమైనది. ముఖ్యంగా కార్తీక పూర్ణిమ నాడు వెన్నెల్లో పరమాన్నం సిద్ధం చేసుకుని.. పూజలు పూర్తయిన తర్వాత ప్రసాదంగా తీసుకోవాలి. పగలంతా ఉపవాసం ఉండాలి. ఇలా చేయడం వల్ల మీ జీవితంలో ఎదురయ్యే అడ్డంకులన్నీ తొలగిపోయి సుఖసంతోషాలతో జీవిస్తారు.

### త్రిపుర పూర్ణిమ విశేషాలు..

పురాణాల ప్రకారం, కార్తీకేయుడు తారకాసురుడు అనే రాక్షసుడిని సంహరించాడు. ఆ రాక్షసుడి ముగ్గురు పుత్రులను కలిపి తారకాక్షుడు, కమలాక్షుడు, విద్యున్మాలిలను త్రిపురాసులు అంటారు. వీరు బ్రహ్మదేవుడి కోసం తపస్సు చేసి ఒక నగరం నిర్మించి ఇవ్వమని వరం కోరారు. వేయి సంవత్సరాలకు ఒకసారి కలిసి ఉండేటట్లు.. అలా కలుసుకున్న సమయంలో ఒకే బాణంతో ఎవరైతే వీరిని నాశనం చేయగలరో.. అలాంటి వారి చేతిలోనే మరణం పొందేలా వరం





పొందుతారు. ఈ వరం పొందిన తర్వాత త్రిపురాసులు మూడు లోకాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కార్తీక పౌర్ణమి రోజున శివయ్య ఒకే బాణంతో ఈ ముగ్గురు రాక్షసులను సంహరించాడు. అప్పటి నుంచి త్రిపురాసులను సంహరించిన రోజు త్రిపుర పూర్ణిమ అని పిలుస్తారు. ఇదే రోజున దేవ్ దీపావళి కూడా జరుపుకుంటారు.

### భక్తేశ్వర వ్రతం



ఈరోజు ఆచరించే వ్రతాలలో భక్తేశ్వర వ్రతం ఒకటి. ఇది స్త్రీలకు సౌభాగ్యం కలిగిస్తుంది. భక్తురాలి కోరికను మన్నించి వరాలిచ్చే వ్రతం కాబట్టి దీనికీపేరు. ఇది ప్రాచుర్యంలోకి రావడానికి ఒక కథ ఉంది. పాండ్యుడు, కుముద్వతి దంపతులు సంతానార్థం శివుని ఆరాధించి ప్రత్యక్షం చేసుకున్నారు. వారుచేసిన ఆరాధనలోని చిన్నలోపంవల్ల సరైన వరం ఇవ్వదలచుకోలేదట శివుడు. అందుకే 'అల్పాయుష్కుడు, అతిమేధావి అయిన కొడుకు కావాలా... పూర్ణాయుష్కురాలు, విధవ అయిన కుమార్తె కావాలా అని అడిగితే- కుమారుణ్నే కోరుకున్నారా దంపతులు. అతడి వయసు పెరుగుతున్న కొలదీ వారిలో గుబులూ జోరెత్తుతోంది. ఆ సమయంలో శివభక్తి పరాయణురాల్పైన అలకాపురి రాజకుమార్తెపై వారి దృష్టిపడింది. ఆమె పిలిస్తే శివుడు పలికేటంత భక్తి, శక్తి కలదని విన్నారా దంపతులు. ఆ పిల్లను తమ కోడలిగా చేసుకుంటే తమబిడ్డను విశాఖ మత్స్యకారులకు రూ.7 కోట్లు నష్టపరిహారం చెల్లించిన జగన్ ప్రభుత్వం..! పూర్ణాయుష్కుడిగా మార్చే బాధ్యత ఆమె చూసుకుంటుందని ఆలోచించి అలాగే చేశారు. వివాహమైన కొన్నాళ్లకే భర్తకోసం యమభటులు వచ్చేసరికి విషయం తెలుసుకుందా సాధ్వి. తక్షణమే తనభక్తి ప్రభావంతో శివుని ప్రార్థించి ప్రత్యక్షం చేసుకుని భర్తను పూర్ణాయుష్కుడిగా మార్చుకునే వరం పొందిందని పురాణ కథనం.

కేదారేశ్వర వ్రతం

చంద్రుడు కృత్తిక నక్షత్రంతో కలిసి వున్నరోజు కార్తీక పౌర్ణమి వస్తుంది. ఈ పర్వదినాన నోము నోచుకునే ఇంట కేదారేశ్వరునికి మర్రి చెట్టు ఊడలను తోరణాలుగా, మర్రిపండ్లను బూరెలుగా, మర్రి ఆకులును విస్తర్లుగా పెట్టి పూజలు చేయడం పురాతనకాలం నుంచి సంప్రదాయంగా వస్తోంది. కేదారేశ్వర వ్రతం భార్యాభర్తల మధ్య ప్రేమను పెంచుతుందని పురోహితులు చెబుతున్నారు. ఆది దంపతులకు ఇష్టమైన ఈ వ్రతాన్ని ఎలా పాటించాలంటే కేదారేశ్వర వ్రతంలో 21వ సంఖ్యకు చాలా ప్రాముఖ్యత వుంది.

**ప్రభుం ప్రాణనాథం విభుం విశ్వనాథం**
**జగన్నాథ నాథం సదానంద భాజాం**
**భవద్భవ్య భూతేశ్వరం భూతనాథం**
**శివం శంకరం శంభుమీశానమీడే**
**ఓం నమః శివాయ**
**భక్త జన రక్షక**

**పాహిమాం పాహిమాం-** అంటూ ముక్కంటి స్తుతించుకుని కేదారవ్రతాన్ని ప్రారంభించాలి.
21 పేటల పట్టు లేక నూలుదారాన్ని తోరంగా ధరించాలి. 21 మంది ద్విజులను పూజించిన తర్వాత కలశం/ప్రతిమలోకి కేదారేశుని ఆవాహనం చేయాలి. పూజలో గోధుమపిండితో చేసిన 21 అరిసెలు పాలు, పెరుగు, నెయ్యి, పాయసాలతో పాటు 21 రకాల ఫలాలను, కూరలను నైవేద్యంగా సమర్పించాలి. తప్పనిసరిగా తేనె ఉండాలి. ఈ వ్రతంలో 21వ సంఖ్యకు ప్రాముఖ్యత ఎందుకంటే శిశువు పుట్టినప్పుడు ఏక వింశతి (21) దోషాలుంటాయి. కేదారుని పూజించడం వల్ల ఈ దోషాలు నశిస్తాయి. మనం సమర్పించే నైవేద్య వస్తువులలో 21 దోషాలకు ఒక్కొక్కటి చొప్పున సమర్పణ చేస్తున్నాం. అరిసెలను గోధుమలతో చేయడంలో కూడ ఒక ఆరోగ్య-జ్యోతిష్య రహస్యం ఉంది. గోధుమలు సూర్యునికి ప్రీతికరమైన ధాన్యం. సూర్యుడు మనకు ఆయువునిచ్చేవానిగా జ్యోతిష్యం పేర్కొంది. సూర్యుడు అగ్ని స్వరూపంలో శివుని మూడోకన్నులో కాలాగ్ని రూపంలో దాగివున్నాడు. అనగా, కేదారేశుని పూజించడం వల్ల పరోక్షంగా సూర్యుినిని కూడా ఆరాధించిన వాళ్ళవుతున్నాం.
పాలు-పెరుగుతో శుక్రుని, తేనెతో గురువును, నెయ్యితో శనీశ్వరుని, కూరలతో చంద్రుని. ఫలాలతో బుధుని, బ్రాహ్మణుల ఉపచారంతో కుజుని సేవించిన ఫలం ఈ వ్రతాన్ని చేయడం వల్ల లభిస్తుంది. కేదారేశ్వరుని పూజించడం వల్ల మొత్తం నవగ్రహాలను పూజించిన ఫలం దక్కుతుంది. సంఖ్యాపరంగా 21కి ఏక సంఖ్య చేసినట్లైతే (2ం1=3) మూడు వస్తుంది. ఈ మూడు అనేది త్రిమూర్తి మత్వానికి సంకేతం.

(మిగతా 9వ పేజీలో)





( 8వ పేజీ తరువాయి)

అందుకే ఈ వ్రతంలో 21వ సంఖ్యకు అంతటి ప్రాముఖ్యతని పురోహితులు చెబుతున్నారు. ఈ వ్రతాన్ని ఏకధాటిగా 21 సంవత్సరాల పాటు నిర్వహించి 21వ సంవత్సరపు పూజాంతంలో ఉద్యాపనం (ముగింపు) చెప్పుకోవాలి. మహిళలు, పురుషులనే భేదం లేకుండా ఈ రోజు ఇంటిల్లి పాది కఠోర ఉపవాసాలుండి శివుడిని ధ్యానిస్తారు. నోములు నోచు కుంటారు. ఈ నోము నోచుకున్నవారికి అష్టైశ్వర్యాలకు, అన్నవస్త్రాలకు లోటుండదని భక్తులకు అపారమైన నమ్మకం. పవిత్ర మనస్సులతో పరిశుభ్రమైన నీరు, ఆవుపాలు, చెరుకు, కొబ్బరికాయలు, తమలపాకులు, పువ్వులతో పూజలు చేసి కర్పూర నీరాజనం చేస్తారు. అనంతరం నక్షత్రదర్శనం చేసుకుని స్వామికి నివేదించిన వాటినే ప్రసాదంగా తీసుకుంటారు.

## శ్రీ కేదారేశ్వర వ్రత కథ

పరమేశ్వరుని అర్ధాంగి పార్వతి తన పతి శరీరంలో అర్ధభాగం పొందే నిమిత్తం చేసిన వ్రతమగు కేదారేశ్వరుని వ్రతాన్ని గురించి చెబుతాను శ్రద్ధతో వినవలసిందని సూతుడు శౌనకాదులకు చెప్పారు. శివుడు పార్వతీ సమేతుడై కైలాసంలో నిండు సభలో కూర్చునియున్నాడు. సిద్ధ-సాధ్య- కింపురుష-యక్ష-గంధర్వులు శివుణ్ణి సేవిస్తున్నారుదేవముని గణములు శివుని స్తుతిస్తున్నారు. ఋషులు-మునులు-అగ్నివాయువు-వరుణుడు-సూర్యచంద్రులు-తారలు-గ్రహాలు-ప్రమదగణాలు-కుమారస్వామి-వినాయకుడు-వీరభద్రుడు-నందీశ్వరుడు సభలో ఉపవిష్ణులై ఉన్నారు. నారద తుంబురాదులు శివలీలను గానం చేస్తున్నారు. రసాల-సాల-తమలా-వకుళ-నరికేళ-చందన-పనస-జంభూ వృక్షములతోను చంపక-పున్నాగ-పారిజాతాది పుష్పాలతోను మణిమయ మకుట కాంతులతో చెలువొందు నదీ నదపరతములతోను చతుర్ధశభువనాలు పులకిస్తున్నాయి.అలాంటి ఆనందకోలాహలములలో "భృంగురిటి" అనబడే శివభక్త శ్రేష్టుడు ఆనందపులకితుడై నాట్యం చేయసాగాడు. అతడు వినోద సంభరితములైన నాట్యగతులతో సభాసదులను, శివుడ్ని మెప్పిస్తూ ఉన్నాడు. శివుడు అతనిని అభినందించి సింహాసనంపైన వున్న పార్వతిని వీడి సింహాసనమునుండి లేచి భృంగురిటిని తన అమృత హస్తంతో తట్టి ఆశీర్వదించాడు. అదే అదనులో భృంగి మొదలైన వందిమాగాదులు శివునికి ప్రదక్షిణంచేసి నమస్కరించారు. ఇది గమనించిన పార్వతీ భర్తను చేరి "నాథా! నన్ను విడిచి మీకు మాత్రమే వీరెలా నమస్కరించిరి. ఆటపాటలతో మిమ్మల్ని మెప్పించి మీ నుండి నన్ను వేరు పరచి ఇలా ఎలా చేశార"ని ప్రశ్నించింది. అప్పుడు సదాశివుడు సతీమణి పార్వతిని సందిటకు తీసుకొని "దేవీ! పరమార్ధ విదులైన యోగులు నీవలన ప్రయోజనం కలుగచేయబడవని నిన్ను ఇలా ఉపేక్షించి నాకు మాత్రమే నమ-స్కరించార"ని జవాబిచ్చాడు.

సాక్షాత్ పరమేశ్వరుని ఇల్లాలినైయుండి ఆ దండప్రణామములకు నోచుకొని అయోగ్యురాలనని కోపగించి ఈశ్వరునితో సమానమైన యోగ్యతను ఆర్జించటం కోసం తపస్సు చేయాలని నిశ్చయించుకుంది. కైలాసాన్ని వదలి... శరభ శార్దూల గజములుగల నాగ గరుడ చకవాక పక్షసముదాయంతో నానావిధ ఫలపుష్ప తరులతాదులతో కూడుకొనిన్న సస్యశ్యామలమైనటువంటి గౌతమాశ్రమానికి వచ్చింది. ఆశ్రమవాసులు ఆమెను చూచి అతిథి మర్యాదలు చేసి "తల్లీ నీవెవరివి ఎవరిదానవు ఎక్కడనుండి వచ్చివు నీరాకకు గల అగత్యమేమిటి?" అని పార్వతిని ప్రశ్నించారు. వారి ప్రశ్నలకు పార్వాతి మిక్కిలి ఆనందించినదై "యఙ్ఞయాగాది క్రతువులచే పునీతమైన గౌతమముని ఆశ్రమంలో నియమనిష్టాగరిష్టులై అలరారు పుణ్యపురుషులారా పవిత్రాంగనలారా నేను హిమవంతుని పుత్రికను సాక్షాత్ పరమేశ్వరుని ఇల్లాలిని. శివునిసతిగా నా నాధునితో సమానమైన యోగ్యతను పొందగోరి తపస్సు చేయాలని సంకల్పించుకొన్నాను. ఇందు నిమిత్తమై మీ ఆశ్రమానికి వచ్చాను" అని చెప్పింది పార్వతి." మహర్షులారా! జగత్కళ్యాణాభిలాషులారా! నేను ఆశించిన ఫలాన్ని పొంది శివుని అర్ధాంగినై తరించడానికి తగిన వ్రతాన్ని నాకు ఉపదేశించండి అని పార్వతి వారిని కోరుకుంది. అందుకు గౌతముడు "పార్వతీ! ఈప్సితార్ధదాయకమైన ఉత్తమ వ్రతం ఒకటి ఉంది. అది కేదారేశ్వర వ్రతం. నీవు ఆ వ్రతాన్ని ఆచరించి మనోభీష్ట సిద్ధిని పొందవలసింది" అన్నాడు గౌతముడు.

వ్రతవిధానాన్ని వివరించమని పార్వతి గౌతముడ్ని కోరింది. "జగజ్జననీ ఈ వ్రతాన్ని భాద్రపదమాసంలో శుక్ల అష్టమిలో ఆచరించాలి. ఆరోజున శుచిగా స్నానాదులు ఆచరించి నిర్మలమైన మనస్సుతో మంగళకరములైన ఏకవింశతి దారముతో చేతికి తోరముని ధరించి షోడశోపచార విధులతో పూజను నిర్వహించి ఆ రోజున ఉపవాసముండవలెను. మర్నాడు విప్రులకు భోజనం పెట్టి ఆ తరువాత ఆహారమును తీసుకోవాళి. ఇలా వ్రతాన్ని ఆరంభించిన రోజునుండి అమావాస్య వరకు పూజాక్రమముతో కేదారేశ్వరుని ఆరాధించాలి. యింకా ధాన్యరాశినిపోసి అందులో పూర్ణకుంభాన్ని వుంచి ఇరవై ఒక్క పర్యాయములు సూత్రమును చుట్టి పట్టువస్త్రముతో దానిని కప్పియుంచి నవరత్నములు గాని సువర్ణమునుగాని ఉంచి గంధ పుష్పాక్షలతో పూజించాలి. దేవీ ఇరవై ఒక్కమంది బ్రాహ్మణులను రప్పించి వారి పాదములను కడిగి కూర్చుండబెట్టి యధావిధిగా ధూప దీప గంధ పుష్పాక్షతలతో పూజించి భక్ష్య-భోజ్య, నైవేద్యాదులు కదళీఫలాలు పనసలు ఆరగింపచేసి తాంబూలదక్షిణలిచ్చి వారిని తృప్తి పరచాలి. ఈ విధంగా వ్రతమాచరించిన వారిని శివుడు అనుగ్రహించి మనోభీష్టసిద్ధిని కలుగచేచేస్తాడ"ని గౌతముడు పార్వతికి వివరించాడు.

గౌతమ మహర్షి చెప్పిన విధి విధానాలను అనుసరించి పార్వతి కేదారేశ్వర వ్రతాన్ని నిష్టగా భక్తితో చేసింది. పరమేశ్వరుడు సంతుష్టాంతరంగుడై ఆమె అభీష్టానుసారం తనమేనులో సగభాగాన్ని పార్వతికి అనుగ్రహించాడు. అప్పుడు జగదాంబ సంతుష్టాంతరంగయై భర్తతో నిజనివాసమైన కైలాసానికి చేరుకుంది. కొంతకాలానికి శివభక్తపరాయుణడైన చిత్రాంగదుడ అనే గంధర్వుడు నందికేశ్వరుని వలన కేదారేశ్వరవ్రతాన్ని దాని మహత్తును విన్నవాడై మనుష్యలోకానికి దానిని వెల్లడిచేయగోరి దివినుండి భువికి చేరుకొని ఉజ్జయినీ నగరంలో ప్రవేశించి ఆ నగరాన్ని పరిపాలిస్తున్న రాజు వజ్రదంతుడికి కేదారవ్రత విధానాన్ని వివరించాడు. వజ్రదంతుడు ఆ వ్రతాన్ని ఆచరించి శివానుగ్రహంతో సార్వభౌముడయ్యాడు. ఆ తరువాత ఉజ్జయినీ నగరంలో గల వైశ్యుడికి పుణ్యవతి, భాగ్యవతి అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వారు ఒకరోజు తండ్రిని చేరి "జనకా మాకు కేదార వ్రతం చేయడానికి అనుమతి యివ్వండి" అని అడిగారు. అందుకు అతను "బిడ్డలారా! నేను దరిద్రుడను. సామాగ్రులను సమకూర్చగల పాటివాడను కాను. మీరా ఆలోచనను మానుకోండ"ని పలికాడు. అందుకా వైశ్యపుత్రికలు "నీ ఙ్ఞయే మాకు ధనము అనుమతిని యివ్వవలసింద"ని కోరుకున్నారు.

వారిద్దరూ ఒక వటవృక్షంక్రింద కూర్చుని తోరముకట్టుకొని పూజను భక్తితో చేసుకున్నారు. మహేశ్వరుడు వారికి పూజాసామాగ్రిని అనుగ్రహించాడు. వారు కల్పోక్తముగా వ్రతమాచరించారు. శివుడు సాక్షాత్కరించి వారికి ఐశ్వర్యాలు, సుందర రూపాలను ప్రసాదించి అంతర్ధానమయ్యాడు. ఆ వైశ్య పుత్రికలకు యుక్తవయసు వచ్చింది. సౌందర్యసోయగం కలిగిన ఆ వైశ్య పుత్రికలో పెద్దామె పుణ్యవతిని ఉజ్జయినీ నగర మహారాజు, చిన్నామె భాగ్యవతిని చోళభూపాలుడు వివాహం చేసుకున్నారు. వారి తండ్రియైన వైశ్యుడు ధనదాన్య సమృద్ధితో రాజభోగాలతో పుత్రులను పొంది సుఖంగా జీవిస్తున్నాడు. మరికొంతకాలానికి చిన్నకుమార్తె భాగ్యవతి ఐశ్వర్య మధోన్మతురాలై కేదారవ్రతాన్ని మరచిపోయింది. అందువల్ల ఈశ్వరానుగ్రహం కోల్పోయింది. ఆమె భర్త ఆగ్రహానికి గురైంది, ఆమె భర్త ఆమెను, కుమారుడ్ని రాజ్యము నుండి వెడలగొట్టివేసాడు. ఆమె పడరాని పాట్లు పడుతూ ఒక బోయవాని ఇంట ఆశ్రయం పొందింది.

ఒకనాడు ఆమె తన కుమారుడ్ని చెంతకు పిలిచి "నాయనా నీ పెద్దతల్లి ఉజ్జయినీపురం మహారాణి ఆమె వద్దకు వెళ్ళి మన దీనస్థితిని వివరించి ఆమెను సహాయమర్జించి తీసుకొని" రావలసిందని చెప్పిపంపించింది. అతడు ఉజ్జయినీకి వెళ్ళి తమ దుస్థితిని వివరించాడు. ఆమె కొంత ధనమిచ్చి కుమారుడ్ని సాగనంపింది. అతడు తిరిగివస్తుండగా మార్గమధ్యలో మహేశ్వరుడు చోరుని రూపంలో వానిని అడ్డగించి అతని వద్దగల ధనాన్ని కొల్లగొట్టాడు. అతడు జరిగిన దానికి మిక్కిలి విచారించి మరల పెద్దతల్లి వద్దకు వెళ్ళి జరిగిన సంగతిని వివరించాడు. ఆమె మరలా కొంత దనాన్నిచ్చి పంపింది. ఈ పర్యాయము కూడా మార్గమధ్యలో చోరురూపుడైన శివుడాసొమ్మును తీసుకొనిపోయాడు. మరల అతడు పెద్దతల్లి వద్దకు బయలుదేరగా అంతర్వాహిని నుండి ఈశ్వరుడు .. "ఓయి! నీవు ఎన్నిసార్లు నీపెద్దతల్లి నడిగి సొమ్ము తెచ్చుకున్నా నీ తల్లి కేదారవ్రతాన్ని మానివేసిన కారణంగా ఆ సొమ్ము మీకు దక్కద"ని హెచ్చరించాడు. ఆ మాటలు విన్న అతడు తిన్నగా పెద్దతల్లి వద్దకు వెళ్ళి తాను విన్న మాటలను తెలియచెప్పాడు. అప్పుడామె బాగా ఆలోచించి అతని చేత కేదారవ్రతం చేయించి డబ్బిచ్చి పంపింది. తల్లితో కేదార వ్రతం చేయవలసిందిగా చెప్పమన్నది. అతడు ఆ ప్రకారం తల్లి వద్దకు వెళ్ళి పెద్దతల్లి ఇచ్చిన సొమ్మును ఇచ్చి వ్రతం చేయవలసిందని పెద్దమ్మ చెప్పిన మాటలను చెప్పాడు. గుర్తు కలిగిన భాగ్యవతి భక్తితో కేదారవ్రతాన్ని చేసింది. ఆమె భర్త మందీమార్భలంతో వచ్చి ఆమెను, కుమారుడ్ని రాజధానికి తీసుకొని వెళ్ళాడు. భాగ్యవతి ప్రతి సంవత్సరం కేదారవ్రతం చేస్తూ శివానుగ్రహం పొంది సుఖశాంతులతో సౌభాగ్యసంపదలతో జీవిస్తున్నది.

నేడు ప్రత్యేకంగా చేయవలసినవి :లి దైవ దర్శనం , దీపారాధన , దీపదానం , సాలగ్రామ దానం , దీపోత్సవ నిర్వహణ ఈ రోజు విశేష శుభ ఫలితాలను అనుగ్రహిస్తాయి అని కార్తీక పురాణంలో పేర్కొనబడినది. ఎవరి శక్తి సామర్ధ్యాలను బట్టి హరి హారులను సేవించి వారి కారుణ కటాక్షాలు పొందండి. వీరిని ఎంత నిష్ఠతో తరిస్తే అంత శుభఫలితాలు ఉంటాయి,



# ఎలక్షన్ సీజన్



## చిన్నకథ

నాగావళి నదికి ఒడ్డున సంగంవలస అనే పెద్ద గ్రామమొకటి ఉంది. అక్కడే సువర్ణముఖి, వేగావతి నదులు నాగావళిలో కలుస్తున్నాయి. అందుకే ఆ ప్రాంతాన్ని త్రివేణీసంగమం అంటారు. ఆ ప్రాంతమంతా ప్రాకృతికశోభతో అత్యంత ఆహ్లాదకరంగా ఉంటుంది. కొండల నడుమ గుండా ప్రవహించే నదుల గలగలల సోయగాలు యాత్రికులను కనువిందు చేస్తుంటాయి. ఆ నదులకు ఆనుకుని ఉన్న పంటపొలాలు పచ్చదనంతో పలకరిస్తుంటాయి. అంత అందమైన సంగంవలస గ్రామంలో రాఘవవర్మ ఏకైక భూస్వామి. గతంలో వారి పూర్వీకులే రాజులూ జమీందారులూను. అక్కడ కొంతమేర శిధిలావస్థలో ఉన్న కోట ఒకటి ఉంది. ఆ కోటలో ఓ ప్రక్కన ఒక అధునాతన భవనం ఉంది. అదే రాఘవవర్మ నివాసం.

వర్మ సంగంవలస నియోజకవర్గానికి గతసారి జరిగిన సాధారణ ఎన్నికలలో శాసనసభ్యునిగా పోటీచేసి ఓడిపోయారు. గతంలో వారి తాత మాధవవర్మ మూడుసార్లు ఎమ్మెల్యే అయ్యారు. తర్వాత వారి తండ్రి విక్రమవర్మ ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి, రెండుసార్లు మంత్రిగా కూడా పదవిని అలంకరించారు. ఒకప్పుడు వారి తాతదండ్రుల్లా నేడు వీరికి గెలుపేమి సునాయాసం కాదు. ఎందుకంటే ఆ నియోజకవర్గంలో వారి సామాజిక వర్గం ఉండేది బహుస్వల్పమే. నేడు బహుజన సామాజిక వర్గాలలో రాజకీయ చైతన్యం పెరిగింది. ఆయా వర్గాలు ఐక్యంగా పనిచేయడంతో జనాభాపరంగా తక్కువ ఉన్న అగ్రవర్ణాల గెలుపేమి ఇంతకుమునుపులా సులువు కాదు. అందువల్లనే వర్మ గత ఎన్నికల్లో పోటీచేసి ఓ సామాన్యుడి చేతిలో ఓడిపోయాడు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో ఉన్న బహుజన వర్గానికి చెందిన ఓ సామాజిక వర్గం రాజకీయాలను బాగా శాసిస్తున్నది. అందువల్ల అగ్రవర్ణ వర్గాలకు చెందిన రాఘవవర్మ గెలుపు ఆనాడు అసాధ్యమైంది. కానీ వర్మ ఈసారైనా గెలిచి ఎమ్మెల్యే కావాలని తహతహలాడుతున్నాడు. ఈసారి ఎన్నికల్లో ఎలాగో ఒకలాగా విజయాన్ని సాధించాలనే పట్టుదలతో ముందుకు పోతున్నాడు. డబ్బు అంతకు పదింతలు విరజల్లాలనే ఆలోచనతో ఉన్నాడు. తన తండ్రీతాతల్లా గెలిచి తన సత్తా ఏంటో అందరికీ చాటాలనుకుంటున్నాడు. అయితే ఒకవైపు తనకు గెలుపు సాధ్యం కాకపోవడం పట్ల బాధతో ఉన్నాడు కూడా.

ఈ రోజుల్లో ఎమ్మెల్యేగా గెలవాలంటే కోటానుకోట్లు డబ్బులు అవసరం. ఆర్థికంగా వర్మను ఎదుర్కొనే సత్తా ఎవరికీ లేదు. కానీ గతసారి జరిగిన ఎన్నికల్లో ఆయన ఓటమిపాలైయ్యారు. సాధారణంగా బహుజన వర్గాల అభ్యర్థులు అంతలా ఖర్చు పెట్టలేని స్థితిలో ఉంటారు. అయినప్పటికీ గత ఎన్నికలో ఆ వర్గాల ప్రజలు ఒక్కొక్కరుగా డబ్బులు చందాలుగా వేసుకుని తమ అభ్యర్థిని గెలిపించుకున్నారు. అంటే ప్రజాదరణ, కులం బలంగా ఉంటే డబ్బు నామమాత్రమే అని తెలుస్తున్నది. అది వర్మకు కూడా ఎరుకే. కానీ ఈసారి ఎన్నికల్లో వర్మ గెలవాలంటే బహుజన వర్గాల్లో చీలికలు తేవాలి. బహుజనుల్లో ఉన్న వెనుకబడిన వర్గాలు, దళితులు, మైనార్టీలలో తగాదాలు సృష్టించాలి. అలా సృష్టించే ప్రయత్నాల్లో రాఘవవర్మ ఉన్నారు. అయితే నేటి బహుజన సాధికారత ఉద్యమంలో విరివిగా పాల్గొంటున్న క్రింది వర్గాల ప్రజలు వర్మ ఎత్తులను పారనీయడం లేదు. అనేక విధాలుగా ప్రయత్నిస్తున్నప్పటికీ వర్మకు శత్రువర్గాలలో చీలిక తెచ్చేందుకు అవకాశం దొరకటం లేదు. అది వర్మకు మింగుడుపడని విషయం.

ఈ దఫా ఎన్నికలు రానే వచ్చాయి. నోటిఫికేషన్ విడుదలయ్యింది కూడా. ఒకవైపు నామినేషన్ పత్రాలు భారీయెత్తున దాఖలవుతున్నాయి. ఇదే అదనుగా భావించి తిరిగి ఎన్నికల్లో పోటీ చేసేందుకు వర్మ పావులు కదుపుతున్నారు. ఈ క్రమంలో అతను నామినేషన్ పర్వం పూర్తయింది. నామినేషన్ వేసేందుకు తమ పార్టీ వారిని, డబ్బు ఎరజూపి మిగతా మరికొంత మందిని పోగేసుకొని అట్టహాసంగా వర్మ తన పని పూర్తి చేసుకున్నారు.

ఇదిలా ఉంటే గతసారి వర్మను భారీ మెజారిటీతో ఓడించిన బహుజన అభ్యర్థి పారయ్య ప్రజా సంక్షేమం కోసం పాటుపడడంలో విఫలమయ్యాడు. పనితనం చూపకపోవడంతో ప్రజలు అతని అభ్యర్థిత్వాన్ని ఇప్పుడు తిరస్కరించుచున్నారు. దాంతో బహుజనులలో కొత్త అభ్యర్థిని నిల్చోపెట్టడానికి చర్చ వచ్చింది. ఎవరిని నిలబెట్టాలని చర్చించే క్రమంలో ఏకాభిప్రాయం కుదిరిందిలా. కుశాలపురం మేజర్ పంచాయతీ గ్రామంలో సన్యాసప్పలనాయుడు అనే బహుజన వర్గానికి చెందిన యువకుడు సర్పంచ్ అయ్యాడు. సన్నకారు రైతు కుటుంబానికి చెందిన నాయుడు ఉన్నత విద్యను అభ్యసించాడు. చదువుకున్న రోజుల్లో ప్రజాతంత్ర ఉద్యమాలలో విరివిగా పాల్గొన్న ఉపాధ్యాయులు అతనిలో సామాజిక స్పృహ కలిగేలా తీర్చిదిద్దారు. దాంతో నాలుగేళ్ల కాలంలో తన గ్రామాన్ని ఆదర్శవంతంగా తయారుచేసాడు. కేవలం ప్రభుత్వ నిధులతోనే కాకుండా, గ్రామ ప్రజలందరి సహకారంతో నిధులు సేకరించి ప్రాధాన్యతా క్రమంలో ఊరి అభివృద్ధికి కృషి చేస్తున్నాడు. సర్పంచ్ గా తన హయాంలో విద్యార్థుల, నిరుద్యోగుల పురోభివృద్ధికై ముందుగా గ్రామంలో ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశాడు. ఆ గ్రంథాలయంలో చదువుకున్న యువతీయువకులు ఎక్కువ మంది ఉద్యోగులుగా మారారు. అక్కడి విద్యార్థులు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడడంతో, అదికాస్తా చుట్టుపక్కల గ్రామాల్లో మ్రారుమోగింది. అలాగే తన ఊరిలో ఉన్న పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పన చేసారు. ఇంకా రహదారుల నిర్మాణము, త్రాగునీటి కల్పన, మురికి కాల్వల నిర్వహణ, చెత్త సేకరణ కేంద్రం ఏర్పాటు మొదలగు కార్యక్రమాలతో అద్భుతమైన పాలనను అందించాడు. ఇలా నాయుడు అందరూ దృష్టిని ఆకర్షించాడు. బహుజన సాధికారక కమిటీ వారు ఏకాభిప్రాయంతో సన్యాసప్పలనాయుడే వర్మకు దీటైన అభ్యర్థని తీర్మానం చేసారు. దాంతో నాయుడు నామినేషన్ కార్యక్రమం పెద్దయెత్తున చేపట్టారు. ఇది వర్మ గుండెల్లో గుబులు రేపింది. అయినప్పటికీ తన రాజకీయ ఎత్తుగడలతో రాఘవవర్మ నామినేషన్ వేసి, ఉధృతంగా ప్రచారం చేపడుతున్నాడు. ఈ నేపథ్యంలో ఒకనాడు కుశాలపురం గ్రామానికి వర్మ వచ్చి ఎన్నికల ప్రచారసభ పెట్టారు. ఆ సభలో వర్మ తన తాతముత్తాతల ఔదార్యాన్ని, పరిపాలనను చెబుతూ తనకి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నాడు. నేను గెలిస్తే మన నియోజకవర్గ పరిస్థితిని మారుస్తానని, మీ అందరి సంక్షేమానికి పాటుపడతానని హామీలు గుప్పిస్తున్నాడు. నాకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరుకుంటున్నాడు. దాంతో ఆ గ్రామ యువత ముందుపడి సభాస్థలి వద్దకు పోయి అయ్యా వర్మగారూ%ౌ%మీరూ, మీ తాత ముత్తాతలు ఈ ప్రాంతానికి ఒరగబెట్టింది చాలు. మీ ఆధిపత్య భావజాలంతో మాపై జరిపిన వేధింపులు, దాడులు మాకు తెలుసు. మమ్మల్ని బానిసలుగా చేసి, మా శ్రమను దోచుకోవడంలో మీ నైపుణ్యం మేమెరుగుదం. ఇంకా మీ పప్పులు ఉడకవు. ఇవి ఆనాటి సత్తెకాలపు రోజులు కావు. మిమ్మల్ని నమ్మి తిరిగి మోసపోవడానికి అని, గట్టిగా సమాధానం ఇచ్చారు. అలా అంటూనే ఈసారి మా వర్గం యువనాయకుడు సన్యాసప్పలనాయుడిని మీకు పోటీగా నిలుపుతున్నాం. కాచుకోండిక అనేసరికి, వర్మ గారి ముఖం మాడిపోయింది. ఏమిటి వీరి చైతన్యం? ఏమిటి వీరి తిరుగుబాటు? అని ఒక్కసారిగా ఆశ్చర్యపోయాడు. వేదిక మీద నుండి దిగి చల్లగా జారుకున్నాడు.

అంతే ఆ క్షణమే ఊరి జనం అంతా సన్యాసప్పలనాయుడును ఎత్తుకొని అక్కడకొచ్చి జయజయధ్వానాలు పలికారు. చేతుల్తో నీలిరంగుల జెండాలను రెపరెపలాడించారు. ఎన్నికల రోజు రానే వచ్చింది. ప్రజలంతా చక్కగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. తన మంచితనం, పనితనమే నాయుడును భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించింది. డబ్బే అన్నివేళలా అన్ని దగ్గర్లా పనిచేస్తుందని ఎవరైనా అనుకుంటే పొరపాటు. ఒక్కోసారి రాజకీయ గాలి ఎటువీస్తే అటే లాభం చేకూరుతుంది. చివరికి మానవవాదమే విజయాన్ని సాధిస్తుందని రాఘవవర్మ గ్రహించారు.

**పిల్లా తిరుపతిరావు-7095184846**

# 'శంకరాభరణం' కథామర్మం




'పాశ్చాత్య సంగీతపు పెనుతుఫానుకు రెపరెపలాడుతున్న సత్సాంప్రదాయ సంగీత జ్యోతిని ఒక కాపు కాయడానికి తన చేతులు అడ్డుపెట్టిన ఆ దాత ఎవరో'

ఎవరు? బెంగళూరు నాగరత్నమ్మ.

శంకరాభరణం కథ  ఎలా పుట్టి ఉంటుంది? ఈ కథ రాయడానికి కె.విశ్వనాథ్ గారు ఎక్కడి నుంచి ఇన్స్పయిర్ అయి ఉంటారు, కథను మెల్లమెల్లగా ఎలా కల్పించుకుని ఉంటారు,

ఎలా తుదిరూపు ఇచ్చి ఉంటారు అనేది ఒక కథకుడిగా నాకు ఎప్పుడూ ఆసక్తి. కాని విశ్వనాథ్ గారు ఎప్పుడూ, తన చివరి రోజుల వరకూ కూడా, ఎన్ని ఇంటర్వ్యూలలో కూడా శంకరశాస్త్రి పాత్రకు, తులసి పాత్రకు ఇన్స్పిరేషన్ ఎవరు అనేది చెప్పలేదు. వనిత టీవీ ఇంటర్వ్యూలో మాత్రం 'అదొక క్షేత్ర పురాణం' అనగలిగారు.

అవును క్షేత్ర పురాణమే. త్యాగరాజ క్షేత్ర పురాణం. తిరువయ్యారు క్షేత్ర పురాణం.  శంకరాభరణం కథకు ఈ క్షేత్రమే ఇన్స్పిరేషన్. ఎందుకంటే నాటి త్యాగయ్యే నేటి శంకర శాస్త్రి! నాటి బెంగళూరు నాగరత్నమ్మే నేటి తులసి!

గత కొన్ని రోజులుగా త్యాగయ్యను చదువుతున్నాను. డాక్యుమెంటరీలు చూస్తున్నాను. తమిళ దూరదర్శన్ వారు తీసిన డాక్యుమెంటరీలో త్యాగయ్య తెలుగువాడు అని చెప్పడానికి నోరు రాలేదు. కాని ఎవరో తమిళ విద్వాంసుడు పాడిన 'సీతమ్మ మాయమ్మ శ్రీరాముడు మాకు తండ్రి' వినిపిస్తే కళ్లు చిప్పిల్లాయి. సీతమ్మను తల్లిగా, శ్రీరాముణ్ణి తండ్రిగా స్వీకరించిన ఈ సదా శిశువునకు ఇక జీవన వ్యవహారాల చింత ఏల?

'నిరాదరణ పొందుతున్న శాస్త్రీయ సంగీతాన్ని పోషించడానికి కోటికి ఒక్క వ్యక్తి ఉన్నా సరే ఈ అమృతవాహిని అనంతంగా ఇలా ప్రవహిస్తూనే ఉంటుంది' అంటాడు శంకర శాస్త్రి క్లయిమాక్స్‌లో.

శంకరాభరణం అంతిమ మెసేజ్ ఇదే. కళాకారులు... పోషకులు. ఈ ఇరువర్గాలు లేకపోతే కళ లేదు. శంకరాభరణం ఈ ఇరువర్గాల ప్రతినిధుల కథ. కళాకారుడు శంకరశాస్త్రి. పోషకురాలు తులసి. త్యాగరాజస్వామి కథ కూడా ఇది కాదా? బెంగళూరు నాగరత్నమ్మ లేకుండా త్యాగరాజస్వామి కథ ఎంత అసంపూర్ణం?

1920ల నాటికి  బెంగళూరు నాగరత్నమ్మకు రెండు లక్షల రూపాయల ఆస్తి ఉండేదని 'గృహలక్ష్మి' పత్రిక రాసింది. గొప్ప విద్వాంసురాలిగా, నాట్యకత్తెగా, దేవదాసీగా (అందుకు ఆమె గర్విస్తుంది) ఆమెకు ఒక అస్తిత్వం, జీవనం ఉన్నా దానంతటినీ త్యజించి త్యాగరాజస్వామి కొరకు జీవితాన్ని అంకితం చేసిందామె. జీర్ణస్థితిలో ఉన్న త్యాగయ్య సమాధిని పునరుద్ధరించి, గుడి కట్టి, సత్రాలు నిర్మించి, ఆరాధనోత్సవాల్లో ముందంజ వేసి, ఆస్తి దారబోసి ఆ మహనీయుడికి వర్తమానంలో పునర్ఘనతను తెచ్చి%--% అచ్చు శంకరశాస్త్రి పాదాల మీద పడి తులసి ప్రాణం విడిచినట్టే తాగయ్య సమాధి చెంతే ప్రాణం విడిచింది. అక్కడే సమాధి అయ్యింది. నేటికీ త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాల్లో పంచకృతులు పాడి త్యాగయ్యను ఆరాధిస్తే, నాదస్వర గానంతో బెంగళూరు నాగరత్నమ్మకు ఘనంగా నివాళి అర్పిస్తారు.

రెండు వేరువేరు కాలాల్లో జీవించి మరణించిన ఈ ఇరువురిని వర్తమానంలో తెచ్చి, వారిరువురి చుట్టు ఒక ఉదాత్తమైన కథను అల్లగలగడం కె.విశ్వనాథ్ మేధోసృజనకు ఉదాహరణ. మరి ఈ విషయం ఎందుకు బయటకు వెల్లడి చేయలేదు? చేస్తే అనేక ప్రశ్నలు రావచ్చు. లేనిపోని చర్చలు జరుగవచ్చు. ఉదాహరణకు త్యాగయ్యది రామభక్తి. శంకరశాస్త్రిది శైవారాధన. ఇక్కడితో మొదలు. పాత్రల సారం వరకే దర్శకుడు తీసుకున్నాడని అర్థం చేసుకుని వదిలే రకం కాదు కదా మనం. ఒకవేళ మనం వదిలినా ఎన్.ఆర్.ఐలు వదలరు.

అయినప్పటికీ కె.విశ్వనాథ్ గారి సబ్/కాన్షియస్ మైండ్ ఈ కథ అల్లికలో ఇది త్యాగయ్య, నాగరత్నమ్మల స్ఫూర్తి అని హింట్స్ వదలుతూనే ఉంటుంది.  శంకరాభరణం ఫస్ట్‌సీన్‌లో శంకరశాస్త్రి నది ఒడ్డున జీర్ణవస్త్రాన్ని ఉతికి ఆరబెడతాడు. తులసి చూస్తుంది.

(మిగతా వచ్చేవారం)

'లింగిడి లింగిడి...' పాట జనాల్లోకి బాగా వెళ్ళింది. దాంతో 'కోట బొమ్మాళి పీఎస్'పై ప్రేక్షకుల చూపు పడింది. ఈ సినిమాలో శ్రీకాంత్, విలక్షణ నటి వరలక్ష్మీ శరత్ కుమార్ ప్రధాన పాత్రల్లో... రాహుల్ విజయ్, శివానీ రాజశేఖర్ జంటగా నటించారు. 'జోహార్', 'అర్జున ఫాల్గుణ' తర్వాత తేజా మార్ని దర్శకత్వం వహించిన చిత్రమిది. మలయాళ హిట్ ఫిల్మ్ 'నాయట్టు'కు రీమేక్ ఇది. అయితే... తెలుగుకు మార్పులు, చేర్పులు చేశారు. సినిమా ఎలా ఉంది?

కథ :

ఏపీలోని టెక్కలి ఉపఎన్నికను అధికార పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుంది. హోమ్ మంత్రి బరిసెల జయరామ్ (మురళీ శర్మ)ను రంగంలోకి దించుతుంది. అయితే... అనుకోకుండా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆ నియోజకవర్గంలో ఎక్కువ ఓట్లు ఉన్న సామజిక వర్గానికి చెందిన వ్యక్తి మరణిస్తాడు. పెళ్లిలో మద్యం సేవించి వస్తున్న పోలీస్ జీప్ యాక్సిడెంట్ చేయడంతో అతను మరణిస్తాడు. ఆ జీపులో హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ (శ్రీకాంత్), కొత్తగా డ్యూటీలో చేరిన కానిస్టేబుల్ రవి (రాహుల్ విజయ్), మహిళా కానిస్టేబుల్ కుమారి (శివానీ రాజశేఖర్) ఉంటారు. అయితే... జీపు నడిపింది వాళ్ళు కాదు. కానీ, ప్రమాదం జరగడానికి కొన్ని గంటల ముందు స్టేషనులో కుమారికి వరుసకు బావ అయ్యే మున్నా (పవన్ తేజ్ కొణిదెల)తో పాటు మరణించిన సామజిక వర్గానికి చెందిన కొందరితో రామకృష్ణ, రవి గొడవ పడతారు. దాంతో యాక్సిడెంట్ కాస్త రాజకీయ సమస్యగా మారుతుంది.

రామకృష్ణకు పోలీస్ శాఖలో ఎంతో అనుభవం ఉంది. అడవుల్లో కూంబింగ్ చేసిన, ఎన్నో ఎన్కౌంటర్లకు కేస్ ఫైల్స్ రాసిన చరిత్ర అతడిది. దాంతో కేసు ఫైల్ ఎలా రాస్తారో అతనికి ఐడియా ఉంది. రవి, కుమారిలను తీసుకుని పరారీ అవుతాడు. మరోవైపు ఎన్నికల్లో పార్టీని గెలిపించడం కోసం నిందితులను 24 గంటల్లో అరెస్ట్ చేస్తామని హోమ్ మంత్రి శపథం చేస్తారు. ఎన్కౌంటర్ స్పెషలిస్ట్, ఎస్పీ రజియా అలీ (వరలక్ష్మీ శరత్ కుమార్)కు ఆ బాధ్యత అప్పగిస్తారు. ఆ తర్వాత ఏమైంది? పోలీసుల నుంచి తప్పించుకోవడానికి రామకృష్ణ ఏం చేశాడు? అతడిని పట్టుకోవడానికి రజియా ఏం చేసింది? ఎత్తుకు పైఎత్తులు వేస్తూ జరిగిన పోరులో అంతిమ విజయం ఎవరిది? అనేది వెండితెరపై చూడాలి.

**విశ్లేషణ :**



ప్రభుత్వం, అధికారం తమ చేతిలో ఉందని కొందరు వ్యక్తులు వ్యవస్థలను ఎలా శాసిస్తున్నారు? – ఈ తరహా కథాంశాలు ప్రేక్షకులకు కొత్త కాదు. కొన్ని సినిమాల్లో చూసే ఉంటారు. అయితే... వ్యవస్థలోని వ్యక్తులే బలిపశువు అయితే? వ్యవస్థ మీద తిరుగుబాటు చేస్తే ఎలా ఉంటుంది? అనేది 'కోట బొమ్మాళి పీఎస్' / 'నాయట్టు' కథ.

**'కోట బొమ్మాళి పీఎస్'లో బ్యూటీ ఏంటంటే...**

సహజత్వానికి దగ్గరగా, హై టెక్నికల్ వేల్యూస్ మిస్ కాకుండా తీయడం! సినిమా ప్రారంభమైన కాసేపటికి శ్రీకాకుళం ప్రపంచంలోకి మనల్ని తీసుకు వెళతారు. ఓ మలయాళ సినిమా రీమేక్ చూస్తున్న ఫీలింగ్ ఉండదు. యాస, భాష దగ్గర నుంచి నటీనటుల ఎంపిక వరకు దర్శక – రచయితలు తీసుకున్న జాగ్రత్తల కారణంగా కొత్త సినిమా చూస్తున్నట్లు ఉంటుంది. 'నాయట్టు' చూసిన వాళ్ళకు కొన్ని కంప్లైంట్స్ ఉండటం సహజమే. అయితే... ఆ సినిమా చూడని మెజారిటీ ప్రేక్షకులకు 'కోట బొమ్మాళి' నచ్చుతుంది.దరాజకీయ నేపథ్యం ఉన్న 'జోహార్' తీసిన అనుభవం దర్శకుడు తేజా మార్నికి ఉంది. 'కోట బొమ్మాళి పీఎస్'లో పొలిటికల్ సీన్లుచక్కగా డీల్ చేశారు. రాజకీయ నాయకులను చూపించే విషయంలో గీత దాటలేదు. ఫస్టాఫ్ రేసీగా ఉంటుంది. ఇంటర్వెల్ తర్వాత ఎమోషనల్ మూమెంట్స్ కూడా రావడంలో స్పీడ్ కొంచెం తగ్గుతుంది. కథ నుంచి బయటకు వెళ్లకుండా తీయడంతో కొన్ని ఎమోషన్స్ రెగ్యులర్‌గా అనిపిస్తాయి. అయితే... క్లైమాక్స్ వరకు సస్పెన్స్ మాత్రం మైంటైన్ చేశారు. నెక్స్ట్ ఏం జరుగుతుంది? అని చూసే థ్రిల్లర్ ఇది. పాటలు కథకు అడ్డు తగల్లేదు. నేపథ్య సంగీతం బావుంది. కెమెరా వర్క్ ప్రొడక్షన్ వేల్యూస్ కూడా బావున్నాయి. సినిమా అంతా ఒక ఎత్తు... 'కోట బొమ్మాళి పీఎస్' పతాక సన్నివేశాల్లో మన వ్యవస్థ గురించి మురళీ శర్మ చెప్పే డైలాగులు మరో ఎత్తు. ప్రజలు ఆలోచింపజేసే విధంగా ఉన్నాయి. నాగేంద్ర కాశి సింపుల్, ఎఫెక్టివ్ డైలాగ్స్ రాశారు.

**నటీనటులు ఎలా చేశారంటే:**

శ్రీకాంత్ నటనను ఆవిష్కరించే పాత్రలు ఇటీవల కాలంలో ఆయనకు అరుదుగా లభిస్తున్నాయి. అగ్ర హీరోల సినిమాల్లో ఆయన కనిపిస్తూ ఉన్నారు. అయితే... కథకు ఆ క్యారెక్టర్లు అలంకారప్రాయంగా మాత్రమే ఉం టున్నాయి. ఈ తరుణంలో 'కోట బొమ్మాళి పీఎస్'లో రామకృష్ణ రోల్ మరోసారి శ్రీకాంత్ నటనను ఆవిష్కరించింది. 'ఖడ్గం' తరహాలో ఆయనకు మరో మెమరబుల్ రోల్ అవుతుంది. సినిమా ప్రారంభంలో రామ కృష్ణ క్యారెక్టర్ చూస్తే... ఓ సాధారణ కానిస్టేబుల్ టైపులో ఉంటుంది. ఆయన కూడా సహజంగా నటించారు. కథ ముందుకు వెళ్లే కొలదీ హీరోయిజం ఎలివేట్ చేసిన తీరు బావుంది. అలాగే, ఆయన నటన! ఓ తండ్రిగా పతాక సన్నివేశాల్లో కుమార్తె గురించి చెప్పే సన్నివేశం కంటతడి పెట్టిస్తుంది. ఈ కథకు అసలైన హీరో శ్రీకాంత్. యాంటీ హీరో వరలక్ష్మీ శరత్ కుమార్. ఎందుకంటే ఆమెను విలన్ అనలేం! ఓ విధమైన నవ్వు, బాడీ లాంగ్వేజ్ మైంటైన్ చేస్తూ కథపై ప్రేక్షకులలో క్యూరియాసిటీ కలిగించారు. రాహుల్ విజయ్, శివానీ రాజశేఖర్ హీరో హీరోయిన్లలా కాకుండా కేవలం పాత్రల్లో ఒదిగిపో యారు. మురళీ శర్మ మరోసారి టిపికల్ మేనరిజం, డైలాగ్ డెలివరీతో ఆకట్టుకున్నారు. ప్రవీణ్, బెనర్జీ, సీవీఎల్ నరసింహారావు, దయానంద్, పవన్ తేజ్ కొణిదెల తమ తమ పాత్రల పరిధి మేరకు నటించారు.

**చివరగా చెప్పేది ఏంటంటే:**

'కోట బొమ్మాళి పీఎస్' ఓ స్లో పాయిజన్. సాదాసీదాగా మొదలై, కాసేపటికి తన ప్రపంచంలోకి మనల్ని తీసుకు వెళుతుంది. తెరపై ఏం జరుగుతుంది? అని ఆలోచింపజేసే గ్రిప్పింగ్ థ్రిల్లర్. రెండు గంటలు మనల్ని మనం మర్చిపోతాం. శ్రీకాంత్, వరలక్ష్మీ శరత్ కుమార్ నటన అంతలా కట్టి పడేస్తుంది. సహజత్వానికి దగ్గరగా తీసిన చిత్రమిది. నోటు తీసుకుని ఓటు వేసే ప్రజల్ని, వ్యవస్థను ఎత్తిచూపుతూ మురళీ శర్మ చెప్పే మాటలు ఆలోచింపజేస్తాయి. కంటెంట్ బేస్డ్ సినిమాలు కోరుకునే ప్రేక్షకులు అసలు మిస్ అవ్వకండి.

---




బ్లాక్ బస్టర్ ఫిల్మ్ 'ఉప్పెన'తో తెలుగు సినిమా ఇండస్ట్రీకి హీరోగా పరిచయమైన మెగా మేనల్లుడు పంజా వైష్ణవ్ తేజ్. ఆ తర్వాత ఆయనకు ఆ స్థాయి విజయం రాలేదు. కానీ, నటుడిగా పేరు పొందారు. తొలిసారి వైష్ణవ్ తేజ్ మాస్ ఫిల్మ్ చేశారు. మరి, 'ఆదికేశవ'తో ఆయన విజయం అందుకుంటారా? లేదా? యువతలో మంచి క్రేజ్ సొంతం చేసుకున్న శ్రీ లీలను మరో విజయం వరిస్తుందా? లేదా?

**కథ :**

చిత్ర (శ్రీ లీల) ఓ మల్టీ నేషనల్ కంపెనీకి సీఈవో! బాలు (వైష్ణవ్ తేజ్) ఆ ఆఫీసుకు ఇంటర్వ్యూకి వెళతాడు. సెలెక్ట్ అవుతాడు. బాలు వ్యక్తిత్వం చిత్రకు నచ్చుతుంది. ఇద్దరూ ప్రేమలో పడతారు. ఆ విషయం తెలిసి చిత్రకు మరొకరిని ఇచ్చి పెళ్లి చేయాలని అనుకుంటున్నట్లు ఆమె పుట్టినరోజు పార్టీలో తండ్రి అందరి ముందు చెబుతాడు. ఆ తర్వాత బాలుకు వార్నింగ్ వార్నింగ్ ఇవ్వబోతుంటే... రాయలసీమకు చెందిన ఎమ్మెల్యే మహా కాళేశ్వర్ రెడ్డి (సుమన్) అన్నయ్య (తనికెళ్ళ భరణి) వస్తారు. బాలు కోసం సీమ మనుషులు ఎందుకు వచ్చారు? వాళ్ళకు, సిటీలో కుర్రాడికి సంబంధం ఏమిటి? బాలును రుద్ర కాళేశ్వర్ రెడ్డి అని ఎందుకు పిలిచారు? సీమలోని చిన్న పిల్లలతో మైనింగ్ చేయించే చెంగారెడ్డి (జోజు జార్జ్)కి, బాలుకు మధ్య ఏం జరిగింది? చివరకు ఏమైంది? అనేది వెండితెరపై చూడాలి.

**విశ్లేషణ :**

'ఆదికేశవ' ట్రైలర్ చూస్తే... ఇదొక మాస్ అండ్ కమర్షియల్ టెంప్లేట్ మూవీ అని ప్రేక్షకులు ఓ అంచనాకు వచ్చారు. ఆ అంచనాలను నిజం చేస్తూ ముందుకు వెళ్ళే చిత్రమిది. స్టార్టింగ్ టు ఎండింగ్... కథ, కథనం, మాటలు, దర్శకత్వంలో కొత్తదనం లేకుండా దర్శకుడు శ్రీకాంత్ రెడ్డి జాగ్రత్త పడ్డారు. ఆయన కమర్షియల్ సినిమా తీయాలని అనుకున్నారు. తీశారంతే! అంతకు ముందు అటువంటి కథలు, సన్నివేశాలు వచ్చాయా? లేదా? అనేది చెక్ చేసుకోలేదు. 'ఆదికేశవ' మాస్ టెంప్లేట్ రొటీన్ సినిమా. అయితే... శ్రీకాంత్ రెడ్డి రచనలో కొన్ని చమక్కులు ఉన్నాయి. ముఖ్యంగా కామెడీలో స్పెషల్ టింజ్ ఉంది. అందువల్ల, ప్రథమార్థంలో కొన్ని నవ్వులు పూశాయి. కమర్షియల్ సినిమా కనుక లాజిక్స్ పక్కన పెట్టేయండి. ఇంటర్వెల్ తర్వాత కథ సీమకు షిఫ్ట్ కావడంతో సినిమా మరీ రొటీన్ అయిపోయింది. కథ, ట్విస్టులు పాపులర్ సినిమాలను గుర్తు చేస్తాయి. దాంతో కాస్త బోరింగ్ మూమెంట్స్ వచ్చి చేరాయి. యాక్షన్ సన్నివేశాలు బోయపాటి సినిమాలను గుర్తు చేశాయి. క్లైమాక్స్ ఫైట్‌లో మాస్ / హీరోయిజం / ఎలివేషన్ పేరుతో అతి చేశారు. కథానాయకుడికి కోపం వస్తే రుద్ర తాండవం చేస్తాడని ముందు నుంచి ప్రేక్షకులను ప్రిపేర్ చేయడానికి ట్రై చేశారు దర్శకుడు. అయితే... విద్యార్థితో స్కూల్ టీచర్ అసభ్యంగా ప్రవర్తించడంతో చెయ్యి నరకడం గానీ, అక్కతో అసభ్యంగా ప్రవర్తించిన విలన్ చెంచాకు విధించే శిక్ష గానీ ఫోర్స్డ్ అనిపించడంతో క్లైమాక్స్ వర్కవుట్ కాలేదు. కామెడీ అనుకున్నారో? మరొకటో? సినిమా చివర్లో వచ్చిన చిన్న సన్నివేశం కారణంగా అప్పటి వరకు సీమలో హీరో చూపించిన ఎమోషన్ మీనింగ్ లెస్ అన్నట్లు మారింది. జీవీ ప్రకాష్ కుమార్ పాటలు, నేపథ్య సంగీతంలో కమర్షియాలిటీ వినిపించింది. పాటల్లో స్టెప్పులు మాస్ జనాలు ఎంజాయ్ చేసే విధంగా ఉన్నాయి. కెమెరా వర్క్ నీట్ గా ఉంది. టెక్నికల్ అంశాల్లో కమర్షియల్ ఫ్లేవర్‌లో కనిపించింది. నిర్మాతలు ఖర్చుకు వెనుకాడలేదని అర్థం అవుతోంది.

**నటీనటులు ఎలా చేశారంటే:**

మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ లో మాస్ కథలకు అవసరమైన కటౌట్, క్వాలిటీస్ ఉన్నాయని చెప్పే ప్రయత్నం చేసిన సినిమా 'ఆదికేశవ'. ఇంటర్వెల్ ముందు వరకు జాలీగా సాగిపోయే లవ్ స్టోరీలా ఉంటుందీ సినిమా. ఆ సన్నివేశాల్లో చలాకీగా చేశారు. ఇంటర్వెల్ తర్వాత కథ మాస్ రూట్ తీసుకుంది. కథకు అవసరమైన మాస్ సన్నివేశాల్లో హీరోయిజం చూపించారు.

కమర్షియల్ సినిమాల్లో కథానాయికగా మరోసారి శ్రీ లీల కనిపించారు. డ్యాన్సులు బాగా చేశారు. క్యూట్ అండ్ లవ్లీ ఎక్స్‌ప్రెషన్స్ ఇచ్చారు. ప్రేక్షకులు ఆమె నుంచి ఇవే కోరుకుంటారనే విధంగా క్యారెక్టర్ డిజైన్ చేశారు. అందుకు తగ్గట్టు శ్రీ లీలతో యాక్టింగ్ చేయించారు. వైష్ణవ్, శ్రీ లీల జోడీ బావుంది. వైష్ణవ్ సుదర్శన్ మధ్య సీన్లు, డైలాగ్స్ కామెడీ టైమింగ్ భలే కుదిరింది. కొన్ని సీన్లు నవ్విస్తాయి. రాయలసీమ నేపథ్యంలో వచ్చిన సినిమాల్లో సగటు విలన్ క్యారెక్టర్లకు, జోజు జార్జ్ పాత్రకు మధ్య డిఫరెన్స్ ఉండదు. రొటీన్ క్యారెక్టర్ అయినా... అందులో ఆయన రూపం కొత్తగా ఉంటుంది. మలయాళంలో ఆయన సినిమాలు చూసిన ప్రేక్షకులకు అయితే ఈ క్యారెక్టర్ డిజప్పాయింట్ చేస్తుంది. జోజు జార్జ్ భార్యగా సదా నటించారు. సుమన్, తనికెళ్ళ భరణి, రాధిక, జయప్రకాశ్ తదితరులవి సైతం రొటీన్ క్యారెక్టర్లే. అనుభవం ఉన్న నటీనటులు కావడంతో తమకు అలవాటైన రీతిలో చేసుకుంటూ వెళ్ళిపోయారు.

**చివరగా చెప్పేది ఏంటంటే:**

వైష్ణవ్ తేజ్ ఊర మాస్ యాక్షన్ ఫిల్మ్ 'ఆదికేశవ'. మెగా మేనల్లుడి రుద్ర తాండవం మెగాభిమానులలో కొందరికి నచ్చవచ్చు. కామెడీ సీన్లు నవ్విస్తాయి. శ్రీ లీల డ్యాన్సులకు ఆమె ఫ్యాన్స్ నుంచి విజిల్స్ పడతాయి. అయితే స్టార్టింగ్ టు ఎండింగ్ ఎంగేజ్ చేసే విధంగా సినిమా లేదు. మధ్య మధ్యలో కొన్ని మెరుపులు మాత్రమే ఉన్నాయి. హిట్టు కోసం వైష్ణవ్ తేజ్ మరో ప్రయత్నం చేయాలేమో!?

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :

suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.



కీర్తి సురేష్